https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 253 | కర్నూలు | ఆదివారం, 28 జనవరి 2024 | పేజీలు 11 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# జగన్‌ను సాగనంపుదాం రండి



- అవినీతి ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం
- ప్రజాకోర్టులో వైకాపాను శిక్షిద్దాం
- వైకాపాకు అభ్యర్థులు కూడా దొరకడం లేదు
- పీలేరు సభలో చంద్రబాబు పిలుపు

తిరుపతి,జనవరి27(శ్రీచక్ర) : జగన్ అవినీతి అక్రమాలకతో ఎపి పూర్తిగా నష్టపోయిందని, ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజాకోర్టులో వైకాపాను శిక్షించే సమయం దగ్గరపడిందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే జగన్ ప్రజల్లోకి వస్తారని విమర్శించారు. ఆయనకు అభ్యర్థులు కూడా దొరకడం లేదని ఎద్దేవా చేశారు. పీలేరులో తెదేపా నిర్వహించిన 'రా.. కదలిరా' సభలో చంద్రబాబు ప్రసంగించారు. వైకాపా ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ప్రజలు కసినంతా ఎన్నికల సమయంలో జగన్‌పై చూపించాలి.

2



## ఆప్ ప్రభుత్వం కూల్చివేతకు బీజేపీ కుట్ర

- ఒక్కో ఎమ్మెల్యేకు 25కోట్ల ఆఫర్
- ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

2

## ఇక్కడున్నది అభిమన్యుడు కాదు..అర్జునుడు

- తనవైపు ఉన్నదంతా పాండవ సైన్యం
- అటువైపు ఉన్నదంతా కౌరవ సైన్యం
- మీరే నాబలం.. మీరే నాగళం
- మీరే నా స్టార్ కాంపెయినర్లు
- భీమిలి వేదికగా ఎన్నికల శంఖారావం పూరించిన జగన్

2



## కొత్త రేషన్ కార్డుల జారీకి కసరత్తు

- బోగస్ రేషన్ కార్డుల తొలగింపును ఈకెవైసీ అమలు

2



## వైసీపీ కోసం తన రక్తం ధారపోశా

- వైసీపీని భుజస్కంధాలపై మోసాను
- ఇప్పుడేమో వారు తనపై ముప్పేట దాడి
- బీజేపీకి తొత్తులగా వైసీపీ, టీడీపీ, జనసేన
- ఏపీ ప్రజల కోసమే కాంగ్రెస్‌లో చేరా
- గుండ్లకమ్మను నిండా ముంచారు
- సంక్రాంతి డ్యాన్సుల్లో మంత్రి బిజీ
- మరోమారు విరుచుకు పడ్డ వైఎస్ షర్మిల

2

## నేడు ఉరవకొండలో.. రా కదలిరా



**తిరుపతి,జనవరి27(శ్రీచక్ర) :**

శనివారం సాయంత్రం ఉరవకొండ బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొననున్నారు. ఆదివారం నెల్లూరు రూరల్, పత్తికొండల్లో చంద్రబాబు బహిరంగ సభలు నిర్వహించనున్నారు. 29న రాజమండ్రి రూరల్, పొన్నూరులో జరగనున్న సభల్లో చంద్రబాబు పాల్గొననున్నారు. 'రా.. కదలిరా!' అన్న పేరుతో రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ బహిరంగ సభలు నిర్వహిస్తోంది. పార్టీని స్థాపించిన సమయంలో దివంగత ఎన్టీ రామారావు 'తెలుగుదేశం పిలుస్తోంది.. రా కదలిరా' అని ఇచ్చిన నినాదానికి అశేష తెలుగు ప్రజానీకం మంత్రముగ్ధులయ్యారు. టీడీపీని అక్కున చేర్చుకున్నారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో ఆ నినాదాన్ని పేరుగా మార్చుకుని ఎన్నికల రణరంగంలోకి దిగాలని టీడీపీ నిర్ణయించింది. 'రా.. కదలిరా' పేరుతో ఈ నెలలో 12 రోజుల్లో మొత్తం 22 సభలు నిర్వహించాలని చంద్రబాబు నిర్ణయించారు.



# ఆప్ ప్రభుత్వం కూల్చివేతకు బీజేపీ కుట్ర

- ఒక్కో ఎమ్మెల్యేకు 25కోట్ల ఆఫర్
- ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

**న్యూఢిల్లీ, జనవరి27(శ్రీచక్ర) :**

తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిజెపి కుట్రలు పన్నిందని ఢిల్లీ సీఎం అర్వింద్ కేజీవ్రాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ నేతలు కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కూల్చేందుకు ఇటీవలె కొందరు బీజేపీ నాయకులు తమ ఎమ్మెల్యేలను సంప్రదించారని చెప్పారు. 21 మంది ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలతో చర్చలు జరిపారని ఆరోపించారు. తాను ఈ విషయం పై ఏడుగురితో మాట్లాడానని వారంతా తిరస్కరించామని చెప్పారని తెలిపారు. కొన్ని రోజుల తర్వాత కేజీవ్రాల్‌ను అరెస్టు చేస్తామని తమ ఎమ్మెల్యేలతో వారు చెప్పినట్టు తెలిసిందని కేజీవ్రాల్ అన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యేలపై విరుచుకు పడతామని బెదిరింపులకు గురిచేశారని తెలిపారు. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని హెచ్చరించారని ఇందుకు ఒప్పుకుంటే 25 కోట్లు ఇచ్చి ఎన్నికల్లో బీజేపీ టికెట్‌పై పోటీ చేయిస్తామని ఆప్ ఎమ్మెల్యేలతో చెప్పారని కేజీవ్రాల్ అన్నారు. మద్యం కుంభకోణంపైనా దర్యాప్తు చేసేందుకు తనను అరెస్టు చేయడం లేదని కేవలం ప్రభుత్వాన్ని కూల్చేందుకు తనని అరెస్టు చేస్తున్నారని కేజ్రివాల్ అన్నారు. గత తొమ్మిదేళ్లలో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఎన్నో కుట్రలు పన్నారని ఆరోపించారు. కానీ అవి ఏ మాత్రం విజయం సాధించలేదని తెలిపారు. దేవుడు, ప్రజలు ఎల్లప్పుడూ తమకు మద్దతు ఇచ్చారని అన్నారు. ఢిల్లీ ప్రజలు ఆప్ ని అమితంగా ప్రేమిస్తారని చెప్పారు. తమ ఎమ్మెల్యేలంతా కలిసి ఉన్నారని ఆప్ చీఫ్ తెలిపారు. ఆప్‌కు చెందిన మొత్తం 21 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ పెద్దలు చర్చలు జరిపారని అన్నారు. తమ ప్రభుత్వాన్ని కూలగొట్టే ప్రయత్నంలో భాగంగానే ఇలా చేస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు కేజీవ్రాల్ ఓ ట్వీట్ చేశారు. '21 మంది ఎమ్మెల్యేలతో చర్చలు జరిగాయి. ఇతర ఎమ్మెల్యేలతో కూడా సంప్రదింపులు జరుపుతున్నాం. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని కూల్చేస్తాం. మీరు కూడా మాతో రావొచ్చు. రూ.25 కోట్లు ఇస్తాం ఎన్నికల్లో బీజేపీ టికెట్‌పై పోటీ చేయండి' అంటూ తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నం చేసిందని కేజీవ్రాల్ ఆరోపించారు. అయితే ఆప్ ఎమ్మెల్యేలు అందరూ బీజేపీ ఆఫర్‌ను తిరస్కరించినట్లు వెల్లడించారు.

# కొత్త రేషన్ కార్డుల జారీకి కసరత్తు

**బోగస్ రేషన్ కార్డుల తొలగింపును ఈకెవైసీ అమలు**

**హైదరాబాద్, జనవరి27(శ్రీచక్ర) :**

తెలగాణలో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, అనర్హుల రేషన్ కార్డులను కూడా తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇటీవల వచ్చిన అబ్యర్థనల ఆధారంగా కొత్త రేషన్ కార్డుల మంజూరుకు ప్రభుత్వం కసతరత్తు చేస్తోంది. రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నవారికి తెలంగాణ ప్రభుత్వం ఇలా శుభవార్త చెప్పబోతోంది. చెప్పింది. ఇటీవలే 5 గ్యారంటీల అమలు కోసం ప్రజాపాలన దరఖాస్తులు తీసుకున్న సర్కార్.. తాజాగా రేషన్ కార్డులకోసం మరోచోట దరఖాస్తులు స్వీకరిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మీ సేవ కేంద్రాల్లో ఫిబ్రవరి చివరి వారంలోపు వీటిని సమర్పించవచ్చు. బోగస్ రేషన్ కార్డుల నిర్మూలనలో భాగంగా ప్రభుత్వం ఈకేవైసీ చేపట్టింది. ఇది పూర్తి చేయడానికి జనవరి 31 వరకు గడువు పొడగిస్తూ పౌర సరఫరాల కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో డిసెంబరు 28 నుంచి జనవరి 6 వరకు కొనసాగిన ప్రజాపాలనలో కూడా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించారు. సబ్సిడీ సిలిండర్ల కోసం మొత్తం 91.49 లక్షల మంది మహిళలు దరఖాస్తు చేసుకోగా, 92.23 లక్షల మంది మహిళలు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు.

# వైసీపీ కోసం తన రక్తం ధారపోశా

- వైసీపీని భుజస్కంధాలపై మోసాను
- ఇప్పుడేమో వారు తనపై ముప్పేట దాడి
- బీజేపీకి తొత్తులగా వైసీపీ, టీడీపీ, జనసేన
- ఏపీ ప్రజల కోసమే కాంగ్రెస్‌లో చేరా
- గుండ్లకమమ్మను నిండా ముంచారు
- సంక్రాంతి డ్యాన్సుల్లో మంత్రి బిజీ
- మరోమారు విరుచుకు పడ్డ వైఎస్ షర్మిల

**ఒంగోలు, జనవరి27(శ్రీచక్ర) :**

యువత కోసమే రాజశేఖరరెడ్డి బిడ్డ ఏపీ రాజకీయాల్లోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. వైసీపీ, టీడీపీ, జనసేన, బీజేపీకి తొత్తులుగా మారాయన్నారు. తనకు ఏపీ పుట్టినిల్లు అయితే... తెలంగాణ మెట్టినిల్లు అని పేర్కొన్నారు. ప్రజలకి న్యాయం జరగాలనే ఏపీ రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. వైసీపీకి తన రక్తం ధారపోశానని షర్మిల తెలిపారు. ఇప్పుడు వైసీపీ తనపై ముప్పేట దాడి చేస్తోందన్నారు. వైసీపీ కోసం తన కుటుంబాన్ని కూడా పక్కన పెట్టి మూడు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశానన్నారు. వైసీపీని తన భుజస్కంధాలపై మోశానని తెలిపారు. వైఎస్ఆర్ బిడ్డ ఎవరికీ భయపడదన్నారు.నేను యుద్ధానికి రెడీ... మీరు రెఢీనా..? వైఎస్ఆర్ పార్టీలో.. వై అంటే వైవీ సుబ్బారెడ్డి.. ఎస్ అంటే సాయిరెడ్డి.. ఆర్ అంటే సజ్జల రామకృష్ణారెడ్డి. వైఎస్ఆర్ పాలనకి.. జగన్ పాలనకీ.. నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అన్నారు. ఒక్క సంవత్సరమైనా జాబ్ క్యాలెండర్ వచ్చిందా..? ఎన్నికల సమయంలో జాబ్ నోటిఫికేషన్ ఇస్తున్నారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పిన జగన్ ఇప్పుడు ఓట్లు ఎలా అడుగుతారు? 70 వేల విలువైన గంగవరం పోర్టు 600 కోట్లకి అమ్మేశాడు. మళ్ళీ ప్రభుత్వం చేతికి గంగవరం పోర్టు రాదు. ఒక్కొక్క కాంగ్రెస్ కార్యకర్త... ఒక్కొక్క సైన్యంగా మారాలి. ఒక ఎంపీ.. ఒక ఎమ్మెల్యే కూడా లేకుండా ఏపీ బీజేపీ వశం అయిపోయింది. జగనన్న బీజేపీ కి బానిసగా మారాడు. ఏపీని కూడా బీజేపీకి బానిసగా మారుస్తున్నాడు. బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ మొదటి సంతకం ఏపీకి ప్రత్యేక హోదా పైనే అని షర్మిల పేర్కొన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టును ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్‌కు సంబంధించి వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంపట్ల షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైఎస్ఆర్ రూ.750 కోట్లు ఖర్చు పెట్టి గుండ్లకమ్మ ప్రాజెక్టు కడితే మెయింటెనెన్స్ కోసం సంవత్సరానికి కోటి రూపాయలు కూడా వైసీపీ ప్రభుత్వం ఇవ్వలేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జలయజ్ఞంలో భాగంగా వైఎస్ఆర్ గుండ్లకమ్మ ప్రాజెక్టు నిర్మించారన్నారు. లక్ష ఎకరాలకు సాగు నీటితో పాటు 12 మండలాలకు తాగు నీరు ఇచ్చే ప్రాజెక్టు గుండ్లకమ్మ అని అన్నారు. 16 నెలల క్రితం ఒక గేటు, మూడు నెలల క్రితం మరో గేటు కొట్టుకుపోయిందని.. మెయింటెనెన్స్ లేక ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయాయన్నారు. ఐదు సంవత్సరాల నుండి ప్రాజెక్టు మెయింటెనెన్స్ చేస్తే గేట్లు కొట్టుపోయేవి కాదని చెప్పుకొచ్చారు. వైఎస్ఆర్ రూ.750 కోట్లు ఖర్చు పెట్టి గుండ్లకమ్మ ప్రాజెక్టు కడితే మెయింటెనెన్స్ కోసం సంవత్సరానికి కోటి రూపాయలు కూడా వైసీపీ ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు. ప్రాజెక్టు మెయింటెనెన్స్ చెయ్యని తమరు.. వైఎస్ఆర్ వారసులు ఎలా అవుతారు జగనన్న అని ప్రశ్నించారు. ఇరిగేషన్ శాఖ మంత్రి సంక్రాంతి డ్యాన్సులు చేశారు తప్ప... ప్రాజెక్టు గురించి పట్టించుకోలేదన్నారు. ఈపాపం వైసీపీ నాయకులది కాదా అని నిలదీశారు. కొట్టుకుపోయిన గేటు పైకి తేలుతూ కనిపిస్తుందంటే వైసీపీ నాయకులు సిగ్గుపడాలన్నారు. వెలుగొండ ప్రాజెక్టుకి తట్ట మట్టి కూడా వైసీపీ వెయ్యలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలో వస్తేనే ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ వస్తాయని షర్మిల పేర్కొన్నారు. వరద ప్రవాహానికి ఏడాది క్రితం ప్రాజెక్టు 6వ నంబర్ గేటు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. అయితే ఏడాది గడిచినప్పటికీ గేటు ఏర్పాటు చేయడంలో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. తాజాగా రెండు నెలలు క్రితం మూడో నెంబర్ గేట్ సైతం కొట్టుకు పోయింది. రెండు టీఎంసీల నీళ్లు వృథాగా సముద్రంలోకి వెళ్లాయి. గుండ్లకమ్మ ప్రాజెక్టు ఖాళీ కావడంతో నీళ్ళు లేక ఆయకట్టు రైతులు, ప్రజలు. ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టుకి కొత్త గేట్లు ఏర్పాటు చేయటంలో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ తీరుని నిరసిస్తూ వైఎస్ షర్మిల ప్రాజెక్టును సందర్శించారు. గత10 ఏళ్లలో టిడిపి అధినేత చంద్రబాబు, ముఖ్యమంత్రి జగన్ లు రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ప్రాజెక్టు గేట్లు కొట్టుకు పోతుంటే సంబంధిత శాఖ మంత్రి మాత్రం సంక్రాంతి డ్యాన్సులు చేస్తున్నారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు.రూ.-750 కోట్లతో- గుండ్లకమ్మ ప్రాజెక్టును వైఎస్ఆర్ కట్టించి.. లక్ష ఎకరాలకు సాగునీరు అందించారని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 12 మండలాల ప్రజలకు, ఒంగోల్ పట్టణానికి త్రాగునీరు అందుతుందన్నారు. అలాంటి ప్రాజెక్టును పూర్తిగా నిర్వీర్యం చేయాలని చూస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. నిర్వహణ విషయంలో గత ప్రభుత్వం, ఇప్పుడున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నిర్వహణ లేకనే గేట్లు కొట్టుకుపోయాయి అధికారులు చెప్పారని.. మరమత్తులు చేయాల్సింది పోయి ప్రాజెక్టు నిర్వహణలో లోపాల చెబుతున్నారని సీరియస్ అయ్యారు. అప్పుడు.. టీడీపీ జలయజ్ఞం దోపిడీ అని అర్థంలేని ఆరోపణలు చేసిందన్నారు. ఇళ్లు కట్టుకున్నా.. దానికి నిర్వహణ అవసరమని.. పట్టించుకోకుండా ఉంటే ఏదైనా తుప్పు పడుతుందన్నారు. ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం గేట్లు కొట్టుకు పోతుంటే డ్యాన్సులు చేస్తుందని విమర్శించారు షర్మిల. సంబంధిత మంత్రి సంక్రాంతి డ్యాన్సులు చేస్తారు తప్పా..పని చేయరన్నారు. జగన్ అన్నకు మరమత్తులు చేయించడానికి మనసు రావడం లేదట.. ఇదేనా వైఎస్సార్ ఆశయాలను నిలబెట్టడం అంటే అని ప్రశ్నించారు. వైఎస్సార్ కట్టిన ప్రాజెక్టును పట్టించుకోని మీరు.. ఎలా వైఎస్సార్ వారసులు అవుతారన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరవండి ..లేకుంటే ప్రాజెక్టు మొత్తం కూలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రూ.10 కోట్లు ఇస్తే ఇస్తే ప్రాజెక్టు నిలబడుతుందన్నారు. ప్రాజెక్టు కింద వేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. వెలిగొండ ప్రాజెక్టును సైతం నిర్లక్ష్యం చేశారని అన్నారు. 40 టిఎంసిల సామర్థ్యం కలిగిన అతిపెద్ద ప్రాజెక్టు వెలిగొండ.. 4.50లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చే ప్రాజెక్టు సైతం పక్కన పడిందన్నారు. గత 10 ఏళ్లలో చంద్రబాబు, జగన్ అన్న ట్టటెడు మట్టి కూడా మోయాలేదని షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# జగన్‌ను సాగనంపుదాం రండి

- అవినీతి ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం
- ప్రజాకోర్టులో వైకాపాను శిక్షిద్దాం
- వైకాపాకు అబ్యర్థులు కూడా దొరకడం లేదు
- పీలేరు సభలో చంద్రబాబు పిలుపు

**తిరుపతి,జనవరి27(శ్రీచక్ర) :**

జగన్ అవినీతి అక్రమాలకతో ఎపి పూర్తిగా నష్టపోయిందని, ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజాకోర్టులో వైకాపాను శిక్షించే సమయం దగ్గరపడిందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే జగన్ ప్రజల్లోకి వస్తారని విమర్శించారు. ఆయనకు అభ్యర్థులు కూడా దొరకడం లేదని ఎద్దేవా చేశారు. పీలేరులో తెదేపా నిర్వహించిన 'రా.. కదలిరా' సభలో చంద్రబాబు ప్రసంగించారు. వైకాపా ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ప్రజలు కసినంతా ఎన్నికల సమయంలో జగన్‌పై చూపించాలి. వచ్చేది యుద్ధం.. దానికి మేం సిద్ధంగా ఉన్నాం. కురుక్షేత్రంలో గెలుపు తెదేపా, జనసేనదే. ఎన్నికల అనంతరం వైకాపా జెండా పీకేయడం ఖాయం అన్నారు. పీలేరు గర్జన రాష్ట్రం మొత్తం వినిపించాలి. జగన్ రాయలసీమ ద్రోహి. గోదావరి నీళ్లు పట్టిసీమ ద్వారా రాయలసీమకు తీసుకొచ్చిన ఘనత తెదేపాదేనని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. గోదావరి మిగులు జలాలను వినియోగించుకుంటే రాయలసీమ సస్యశ్యామలమవుతుంది. అబద్దాల్లో జగన్ పీహెచ్‌డీ చేశారు. రూ.10 ఇచ్చి రూ.100 దోచుకోవడమే ఆయన పాలసీ. ఇలాంటి జలగ మనకు అవసరమా? బటన్ నొక్కుడులో ఎంత దోచుకున్నారో చెప్పాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. వైసీపీ పాలనలో ప్రజలు అల్లాడిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా పీలేరులో రా..కదలి రా బహిరంగ సభలోనూ జగన్‌పై చంద్రబాబు మరోసారి నిప్పులు చెరిగారు. విశాఖలో వైసీపీ నిర్వహిస్తున్న సిద్ధం సభను ఇక్కడ ప్రస్తావిస్తూ.. అవినీతి డబ్బుతో ఎన్నికల సభల కోసం పెద్ద పెద్ద ఫ్లెక్సీలు సిద్ధమని పెడుతున్నారని మండిపడ్డారు. జగన్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్‌కు అభ్యర్థులు కూడా దొరకడం లేదన్నారు. జగన్‌ను ఇంటికి పంపడానికి యువత, రైతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జగన్ అధికార అహంకారాన్ని దించడానికి ప్రభుత్వ ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల అనంతరం వైఎస్సార్ పార్టీ జెండా పీకేయడం తప్పదని స్పష్టం చేశారు. 'యుద్ధం ప్రారంభమైంది. యుద్ధానికి మేము సిద్ధం' అని తేల్చిచెప్పారు. కురుక్షేత్ర ధర్మ యుద్ధానికి జనసేన, టీడీపీ సిద్ధంగా ఉన్నాయన్నారు. 2019లో ముద్దులు పెట్టి బుగ్గలు నొక్కి మోసం చేశారన్నారు. ఒక్క అభివృద్ధి లేదు, ప్రాజెక్టు లేదు, పరిశ్రమ లేదని మండిపడ్డారు.'నేను రాయలసీమ బిడ్డను, నాలో ఉన్నది రాయలసీమ రక్తం. రాయలసీమను రతనాల సీమ చేయాలంటే ఏం చేయాలో అన్ని ఆలోచన చేశాను. హంద్రీనివాపై మేము రూ.4200 కోట్లు ఖర్చు పెట్టాం. జగన్ ఒక రూపాయి కూడా పెట్టలేదు. పీలేరు పుంగనూరులకు నీళ్లు రాలేదు. గాలేరు నగిరిపై రూ.1550 కోట్లు మేము ఖర్చు పెట్టాం అని చంద్రబాబు వెల్లడించారు.ఇదిలావుంటే పీలేరులో చంద్రబాబు పాల్గొన్న బహిరంగ సభలో భద్రతా వైఫల్యం తలెత్తింది. డీ జోన్లోకి జనం వచ్చారు. దీంతో ఎన్ఎస్‌జీ కమెండోలు అప్రమత్తమయ్యారు. చంద్రబాబు చుట్టూ చేరిపోయారు. చుట్టుపక్కల జనం నిండిపోవడంతో చంద్రబాబు భద్రతా సిబ్బంది పూర్తిగా అప్రమత్తమైంది. పోలీసులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషించారు. పీలేరు సభా ప్రాంగణం జనసంద్రం అయింది. రోడ్లన్నీ జనంతో ట్రాఫిక్ జామ్ అయింది. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చెప్పినా జనం వెనక్కు వెళ్ళలేదు. తొక్కిసలాట జరిగే అవకాశం ఉందని, జాగ్రత్తగా ఉండండి అంటూ చంద్రబాబు పలుమార్లు హెచ్చరించారు. సభకు జనం పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. సభా వేదిక వద్దకు అభిమానులు, పార్టీ కార్యకర్తలు దూసుకువచ్చారు. రక్షణగా కట్టిన బారికేడ్లను దాటుకుని వేదిక వద్దకు వచ్చారు. సభా వేదిక ముందు డి సర్కిల్‌లోకి వేల మంది కార్యకర్తలు దూసుకొచ్చారు. సీఎం సీఎం అంటూ సభా ప్రాంగణం స్లోగన్స్‌తో హోరెత్తింది. కార్యకర్తలను అదుపుచేసేందుకు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ హఠాత్పరిణామంతో భద్రతా సిబ్బంది కంగారుపడింది. కార్యకర్తలను అదుపు చేయలేక ఇబ్బంది పడ్డారు.

# ఇక్కడున్నది అభిమన్యుడు కాదు..అర్జునుడు

**విశాఖపట్టణం, జనవరి27(శ్రీచక్ర) :**

విశాఖపట్నంలోని భీమిలి వేదికగా సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2024 ఎన్నికల శంఖారావం పూరించారు. వైనాట్ 175 నినాదంతో గత ఏడాది నుంచి పలు కార్యక్రమాలు చేపట్టిన వైసీపీ ఈ సభతో ఎన్నికల ప్రచారం మొదలుపెట్టింది. సిద్ధం పేరుతో భీమిలి నియోజకవర్గంలోని సంగివలస వద్ద నిర్వహించిన సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. తన వెంట ఉన్నది పాండవ సైన్యం కాగా, అటువైపు కౌరవ సైన్యం ఉందని.. వచ్చే ఎన్నికల యుద్ధంలో పద్మ వ్యూహం పొంచి ఉందన్నారు. ఆ పద్మవ్యూహంలో చిక్కుకుపోవడానికి ఇక్కడ ఉన్నది అభిమన్యుడు కాదు.. అర్జునుడు అన్నారు. ఈ అర్జునుడికి కృష్ణుడి లాంటి ప్రజలు తోడున్నందుకు ఎన్నికల యుద్ధంలో దుష్టచతుష్టయం చంద్రబాబు సహా అందరి ఓటమి తథ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనే ఎందుకు సిఎం కావాలో వివరిస్తూ ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు చేరాయన్నారు. ఇవన్నీ ముందుకు సాగాలంటే మళ్లీ జగనే అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ గుర్తించి ముందుకు రావాలన్నారు. పథకాలు పొందిన మీరంతా నాకు స్టార్ కాంపెయినర్లని అన్నారు. పైన దేవుడిని, ఇక్కడ మిమ్ములను నమ్ముకున్నానని, మీరే నా కాంపెయినర్లని అన్నారు. వైసీపీ మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీని నెరవేర్చాం.. ఇప్పటివరకు 99 శాతం హామీలు నెరవేర్చామని అన్ని స్థానాల్లో తమదే విజయమన్నారు. మనం చేసే మంచి పనులే వైసీపీని గెలిపిస్తాయని చెప్పారు. ఎంతో రాజకీయ అనుభం ఉన్న చంద్రబాబుకు ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేదు.. అందుకే వేరే పార్టీల వెంట పొత్తుల కోసం వెంపర్లాడుతున్నాడని సీఎం వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. ఎంతో రాజకీయ అనుభం ఉన్న చంద్రబాబుకు ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేదు.. అందుకే వేరే పార్టీల వెంట పొత్తుల కోసం వెంపర్లాడుతున్నాడని సీఎం వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. దత్తపుత్రుడి వెంట తిరుగుతున్నా.. గత ఎన్నికల్లో వచ్చిన 23 స్థానాలు కూడా టీడీపీకి రావన్నారు. మరో 25 ఏళ్లపాటు జైత్రయాత్రకు శ్రీకారం చుడుతున్నాం. పేదరికాన్ని, అసమానతలను పోగొట్టిన బాధ్యతల ప్రభుత్వం వైసీపీదేనన్నారు. మరో 75 రోజుల్లో ఎన్నికల యుద్ధం జరగబోతోంది కనుక ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ యుద్ధం అబద్ధానికి, నిజానికి మధ్య.. మోసానికి, నిజాయితీకి మధ్య జరుగుతుందన్నారు. చంద్రబాబు ఇచ్చిన 650 హామీల్లో కనీసం 10 శాతం కూడా నెరవేర్చలేదని సీఎం జగన్ ఆరోపించారు. వైసీపీ సర్కార్ దాదాపు అన్ని హామీలను నెరవేర్చిందన్నారు. ఇచ్చాపురం నుంచి కుప్పం వరకూ చంద్రబాబు చేసేందేమీ లేదని.. టీడీపీ ఏం చేసిందో చెప్పడానికి ఏమీ కనిపించదన్నారు. 56 నెలల కాలంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించాం.. అందరూ ఇది గమనించాలన్నారు. 'ఎక్కడా వివక్ష లేకుండా ఒకటో తేదీన ఉదయాన్నే పెన్షన్ అయినా, పౌర సేవలైనా, ఏ పథకమైనా గడపకు అందించిన ప్రభుత్వం మాది. అందుకోసం గ్రామ వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి సక్సెస్ అయ్యామని చెప్పండి. రైతలన్నల కోసం ఆర్బీకే వ్యవస్థ ఏర్పాటు చేశాం. విలేజ్ క్లినిక్ ఫ్యామిలీ డాక్టర్ ఇంటింటినీ జల్లెడపట్టి ఆరోగ్య సురక్ష అందించాం. ప్రభుత్వ బడిని నాడు నేడుతో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంతో పాటు ట్యాబ్స్ ఇచ్చాం. మహిళా పోలీస్ ను, దిశా యాప్ ను ఒక్క బటన్ నొక్కితే అక్కాచె÷-లలెమ్మల రక్షణ కోసం పోలీసులు చేరుకుని, ఏం జరిగిందని వాకబు చేసే వ్యవస్థను తీసుకొచ్చాం. డిజిటల్ లైబ్రరీలు, ఇంటర్నెట్ బ్రాడ్ బ్యాండ్ లు ఏర్పాటు చేసి మార్పులు తీసుకొచ్చాం. ఈ మార్పులు ఇచ్చాపురం నుంచి కుప్పం వరకు కనిపిస్తాయని' ఏపీ సీఎం జగన్ అన్నారు. అవినీతి లేకుండా, వివక్షకు తావు లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేసిన ఘనత తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో వైవి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్లో ప్రజల ఆరోగ్యాలు కాపాడే నాధుడే లేడు

- దోమలపై దండయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న టి.జి భరత్

**కర్నూలు, జనవరి 27(శ్రీచక్ర):**

విపరీతమైన దోమల ద్వారా కర్నూలు ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శనివారం నగరంలోని 11వ వార్డులో స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన దోమలపై దండయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు ఆల్ అవుట్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలో ఎటు చూసినా దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని చెప్పారు. ప్రజల నుండి పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం.. శానిటేషన్ పనులు చేసి, దోమలను తరిమికొట్టడంలో విఫలమైందని మండిపడ్డారు. తమ ఫ్యాక్టరీ నుండి హైపో ద్రావణం ఉచితంగా ఇస్తామని చెప్పినా మున్సిపల్ అధికారులు తీసుకునేందుకు స్పందించలేదని చెప్పారు. రాజకీయ ఒత్తిళ్లతోనే అధికారులు స్పందించలేదని అర్థమవుతుందన్నారు. కర్నూల్లోని నాయకులు ప్రజలకు మంచి చేయరని.. చేసే వాళ్లను ప్రోత్సహించరని చెప్పారు. అందుకే తానే స్వయంగా ఆదివారం నుండి మౌర్య ఇన్‌లో ప్రజలకు ఉచితంగా హైపో అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. జొహరాపురంలో ఇటీవల 14 ఏళ్ల బాలుడు జ్వరంతో చనిపోయారని చెప్పారు. అందుకే ప్రజలందరూ ఎన్నికల సమయంలో ఎవరు మంచి వారో గ్రహించి ఓటు వేయాలన్నారు. లేదంటే ప్రజలు తీవ్రంగా నష్టపోతారన్నారు. కర్నూల్లో 700 కోట్ల అభివృద్ధి జరిగిందని చెప్పుకుంటున్నారని.. అది ఎక్కడా కనిపించడం లేదన్నారు. ఏ వీధికి వెళ్లినా ప్రజలు సమస్యలే చెబుతున్నారని చెప్పారు. ఎలాంటి అభివృద్ధి చేయకుండా కులం పేరు చెప్పి ఓట్లు అడుగుతారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొచ్చిన సూపర్ 6 పథకాల వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి మెహబూబ్ ఖాన్, ఈశ్వర్, సలీం, మున్ని, ఫర్జానా, సభా, అనంతయ్య, పెంచలయ్య, చిన్నమ్మ , ఖాజా, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.



# చలో పత్తికొండను విజయవంతం చేయండి



**పెద్దకడబూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**

ఈనెల 28న పత్తికొండలో జరిగే రా కదలిరా కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పెద్దకడబూరులోని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్వగృహం నందు టీడీపీ మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న అధ్యక్షతన టీడీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రా కదలిరా కార్యక్రమ పరిశీలకులుగా ఎమ్మెల్సీ తిప్పయ్య స్వామి, మంత్రాలయం నియోజకవర్గ పరిశీలకురాలు శివబాల హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగుతోందని, జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, అక్రమాలను, మోసాలను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో రా కదలిరా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.అందులో భాగంగానే పత్తికొండలో రా కదలిరా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. కావున మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఏసేపు, బీసీ సాధకార సమితి సభ్యులు మల్లికార్జున, నాయకులు దశరథరాముడు, మీసేవ ఆంజనేయులు, తలారి అంజి, వీరేష్ గౌడ్, నరసన్న, దాసప్పరెడ్డి, ఈరన్న, పెద్దయ్య, వెంకటరామిరెడ్డి, మల్లకల్, రాఘవ రెడ్డి, బాషా, సుధాకర్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుటుంబాలు కలిసి ఉంటేనే జీవితం


- దిశా డీఎస్పీ సుధాకర్ రెడ్డి



**కర్నూలు, జనవరి 27(శ్రీచక్ర):**

ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రాల ద్వారా కుటుంబాలకు చక్కటి కౌన్సెలింగ్ ఇచ్చి, వీలైనంత వరకు కుటుంబాలను కలపడానికే ప్రయత్నం చేస్తున్నామని దిశా మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పి ఐ. సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు కర్నూల్ దిశా మహిళా పోలీస్ స్టేషన్‌లో శనివారం దిశా మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి ఐ. సుధాకర్ రెడ్డి ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ నిర్వహించారు. చిన్న చిన్న సమస్యలతో చిన్న చిన్న కారణాలతో పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితుల కుటుంబాలను కలిపేలా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలలో పోలీసు అధికారులు కౌన్సెలింగ్ చేయాలి. ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రాల ద్వారా కుటుంబాలకు చక్కటి కౌన్సెలింగ్ చేసి జంటలను కలపాలన్నారు. కలిసి ఉంటేనే కుటుంబాలు బాగుంటాయని పిల్లలను అనాథలు చేయకూడదని జంటలకు తెలిపారు. చిన్నపాటి కారణాలతో విడిపోకూడదని సర్దుకుపోతేనే జీవితం అని 8 జంటలకు రాజీ చేసి కౌన్సిలింగ్ నిర్వహించారు. కుటుంబ కలహాలు, ఇతర కారణాలతో పోలీసుస్టేషన్ కు వచ్చే వారిని ఫ్యామిలి కౌన్సిలింగ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దిశా మహిళా పోలీస్ స్టేషన్ సిఐ లక్ష్మయ్య గారు, డబ్ల్యూ ఎస్ ఐ వి. టీ. ఆశలత గారు, హెడ్ కానిస్టేబుల్ రామరాజు, పీసీ నజీర్, డబ్ల్యూపిసిస్ రమాబాయి మరియు పుల్లమ్మ గార్లు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ఆఫీసును అకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్




**పెద్దకడబూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**

ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ శనివారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయంను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డు రూమ్ ను పరిశీలించారు. తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ ఆఫీసు సిబ్బందిని, వీఆర్వోలను సబ్ కలెక్టర్ కు పరిచయం చేశారు. మండలంలోని రెవిన్యూ విలేజ్ లు, అందలి పాపులేషన్, రెవిన్యూ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. అనంతరం పెద్దకడబూరులోని సచివాలయం - 2 ను తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ తో కలిసి అకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. జగనన్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై డిజిటల్ అసిస్టెంట్ ను అడిగి తెలుసుకున్నారు. సర్వర్ పని చేయడంలేదని సచివాలయ సిబ్బంది సబ్ కలెక్టర్ కు చెప్పారు. సచివాలయ సేవలు అర్హులందరికీ అందేలా సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నరసప్ప తదితరులు ఉన్నారు.

# ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించి పేద ప్రజలకు వైద్యం కొనసాగించండి

- సీపీఎం కడప నగర కార్యదర్శి



**కడప సిటీ, జనవరి 27 (శ్రీ చక్ర) :**

సిపిఎం కడప నగర కార్యదర్శిరామమోహన్, జిల్లా కమిటీ సభ్యులు బి. దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిలిచిపోయిన ఆరోగ్యశ్రీ సేవలను తిరిగి కొనసాగించేలా ముఖ్యమంత్రి చొరవ చూపాలని సిపిఎం కడప నగర కార్యదర్శి ఎ .రామమోహన్, జిల్లా కమిటీ సభ్యులు బి. దస్తగిరిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నాడు కడప నగరంలోని వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల వద్ద ఆరోగ్యశ్రీ సేవలు నిలిపి వేస్తున్నట్టు ప్రదర్శించిన ఫ్లెక్సీలను వారు సందర్శించారు. వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న ఆరోగ్యశ్రీ, ఈ హెచ్ యస్, తదితర సేవలను జనవరి 25 నుండి నిలిపివేస్తున్నట్టు ఆసుపత్రుల యాజమాన్యాలు పేర్కొన్నారని వారన్నారు. ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు బిల్లులు చెల్లించకపోవటం, గత జూన్ 23 నుండి నిలిచిపోయిన బకాయిలు సుమారు ?1000 కోట్లకు చేరటం, తదితర కారణాల వల్ల ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. దీనికి తోడు సుదీర్ఘకాలంగా ఆరోగ్యశ్రీ పథకం అమలులోని సమస్యలు పరిష్కారం కాకపోవటం, దశాబ్దకాలంగా వివిధ ప్రొసీజర్లు, సర్జరీల ప్యాకేజిలు, పెంచకపోవటం వంటి కారణాల వల్ల ఆసుపత్రుల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన చెందుతున్నారని వారన్నారు. ప్రభుత్వ పథకానికి ఆసుపత్రులు తమ సొంత నిధులను ఖర్చుచేయటం ఇక ఎంత మాత్రం సాధ్యం కాదని వారు తెలిపారన్నారు. అందువల్ల ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ నుండి పెండింగ్ లో ఉన్న అన్ని బకాయిలను తక్షణమే చెల్లించి, పేద ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. అటు ఆసుపత్రి యాజమాన్యాలు, ఇటు సామాన్య ప్రజలు ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. తక్షణమే ఆసుపత్రుల్లో బకాయి పడ్డ ఆరోగ్యశ్రీ బకాయిలన్నిటిని వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేయాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకుడు రామకృష్ణారెడ్డి కూడా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం కడప జిల్లా కమిటీ నియామకం



**కడప సిటీ, జనవరి 27(శ్రీచక్ర) :**

కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం కడప జిల్లా కమిటీ నియమిస్తున్నట్లు కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి, జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు గారి, కడప నగర అధ్యక్షులు విష్ణు ప్రితమ్ రెడ్డి గార్లచేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కార్మిక విభాగం జిల్లా అధ్యక్షునిగా వి.అరుణ్ కుమార్,ఉపఅధ్యక్షులుగా షేక్ కలందర్, డి గుర్రప్ప, ప్రధాన కార్యదర్శులుగా వీర కుమార్, వంకెల రాజా, యన్ యశ్వంత్, ఎస్ వర్ధన్, జి ప్రసన్న కుమార్, షేక్ మహమ్మద్ వల్లి, చంద్ర ఓబులేసు, షేక్ మౌలాలి, ఖాదర్ భాషా షేక్, కార్యదర్శులుగా వీరా, సన్నీ, నాసిర్ భాషా నియామక పత్రాలు అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్లో పూర్వ వైభవం పొందడానికి నిరంతర కృషి చేయాలని వారికి సూచించారు. తమపై నమ్మకం ఉంచి కార్మిక విభాగం జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు అరుణ్ కుమార్ మరియు జిల్లా కమిటీ సభ్యులు కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్యకు, రాష్ట్ర మీడియా చైర్మెన్ తులసి రెడ్డికి, జిల్లా అధ్యక్షులు శ్రీరాములుకి, కడప నగర అధ్యక్షులు విష్ణు ప్రీతమ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# సీజనల్ హాస్టల్ వెంటనే ప్రారంభించాలి




**పెద్దకడబూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండలంలో సీజనల్ హాస్టళ్లు వెంటనే ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు ఈరేష్ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం పెద్దకడబూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద తల్లిదండ్రులు వలసలు తీసుకెళ్లకుండా ఇంటి వద్ద వదలి వెళ్లిన విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కరువు, కాటకాలతో, వలసలతో అల్లాడిపోతున్న మండలాలను గుర్తించాలని తెలిపారు. విద్యార్థులు వలసలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు విద్య, వసతి అందించడం కోసం జిల్లాలో 30 సీజనల్ హాస్టళ్ల ఏర్పాటుకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. అందుకు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. కానీ ఇప్పటి వరకు ఎక్కడ కూడా సీజనల్ హాస్టళ్లు ప్రారంభం కాలేదన్నారు. అధికారుల మాటలు కేవలం పత్రిక ప్రకటనలకే పరిమితం అవుతున్నాయని మండిపడ్డారు. విద్యార్థులను వలసలు నివారించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. మండలంలో సీజనల్ హాస్టళ్లు ప్రారంభించక పోవడంతో పాఠశాలలో రోజు రోజుకు విద్యార్థుల హాజరు శాతం తగ్గిపోతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులను వలసలకు తీసుకెళ్లకుండా తల్లిదండ్రులలో అవగాహన కల్పించాలని, అలాగే వలసలు వెళ్లినా విద్యార్థులను సీజనల్ హాస్టళ్లలో ఉంచి చదువుకునేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షురాలు షర్మిల కర్నూలు పర్యటనను జయప్రదం చేయండి

**పెద్దకడబూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**





పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఈ నెల 29న కర్నూలులో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కురువ గుడిసె నరశింహులు, మండల అధ్యక్షులు ఆనందరాజు, మండల ఉపాధ్యక్షులు లక్ష్మన్న పిలుపు నిచ్చారు. శనివారం పెద్దకడబూరులో వారు మాట్లాడుతూ వైఎస్ షర్మిల పీసీసీ అధ్యక్షురాలు బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో కర్నూలు పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలోపేతం అవుతుందని, అన్ని పార్టీల నేతలు, సామాన్య ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తు న్నారని తెలిపారు. వైసీపీ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని, కాంగ్రెస్ పార్టీతో ప్రజలకు మేలు జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్ షర్మిల కర్నూలు పర్యటనకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా తరలి రావాలని కోరారు.

# మలబార్ గోల్డ్ సామాజిక సేవలు అభినందనీయం

- డిప్యూటీ సీఎం అంజద్ బాష

**కడప సిటీ, జనవరి 27(శ్రీచక్ర) :**




మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష పేర్కొన్నారు. శనివారం నగరంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో 73 మంది విద్యార్థినులకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యాజమాన్యం స్కాలర్‌షిప్పులు పంపిణీ చేసింది. ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం విద్యార్థినులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో అతిపెద్ద బంగారు వజ్రాభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ ,డైమండ్స్ పేద విద్యార్థినులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వడం సంతోషకరన్నారు. మలబార్ గ్రూప్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ఉపకార వేతనాలు అందుకున్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్యారంగమే కాకుండా పర్యావరణ పరిరక్షణ, వైద్యం, పేదల ఇళ్ల గృహ నిర్మాణం తదితరాలలోనూ మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. ఆర్జేడి రవి కుమార్ మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు ఎదురైన ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలన్నారు. ఇలాంటి ఉపకార వేతనాలు అందుకునేందుకు ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి అత్యధిక మార్కులు సాధించాలని ఉద్బోధించారు. డీ ఈ ఓ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మలబార్ గోల్డ్ అందిస్తున్న స్కాలర్షిప్ ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అల్ హబీబా డిగ్రీ కళాశాల చైర్మన్ లయన్ పటాన్ అక్బర్ ఖాన్ మాట్లాడుతూ చదువుకోవాలన్న ఆకాంక్ష ఉంటే పేదరికం ఏమాత్రం అడ్డురాదన్నారు. విద్యార్థినిలు తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పే గురువులు, అలాగే పెద్దల ఎడల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ సూర్య రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్, డైమండ్స్ కడప జోనల్ హెడ్ నిఖిల్ చంద్రన్ , స్టోర్ హెడ్ లెసన్ సత్యన్, మార్కెటింగ్ మేనేజర్ ఇషాక్ బాషా, కార్పొరేటర్లు సుబ్బారెడ్డి, అజ్మతుల్లా కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మోడీ, జగన్, బాబు రాయలసీమ ద్రోహులు : డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**కడప సిటీ, జనవరి 27(శ్రీచక్ర) :**

మోడీ, జగన్, చంద్రబాబు రాయలసీమకు తీరని ద్రోహం చేశారని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి శనివారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విరుచుకుపడ్డారు. రాయలసీమకు బిజెపి శని గ్రహంలా వైకాపా, టిడిపిలు రాహు కేతువులుగా దాపరిచాయని ధ్వజమెత్తారు. వీరి పరిపాలనలో రాయలసీమకు నవరత్నాలు బదులు నవ మోసాలు జరిగాయన్నారు. అవి 1. సంజీవిని లాంటి ప్రత్యేక హోదా అమలు కాలేదు. 2..రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల?ండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు కాలేదు. 3.కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కాలేదు. 4. దుగరాజపట్నం కొత్త ఓడరేవు ఊసే లేదు. 5. శ్రీకాళహస్తి దగ్గర కాంగ్రెస్ పాలనలో ప్రారంభించిన మన్నవరం విద్యుత్ పరికరాల కర్మాగారం మూతపడింది. 6.రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం 2007-08 లో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసి, పనులు ప్రారంభించిన కడప- రాయచోటి- మదనపల్లి- బెంగుళూరు నూతన రైల్వే బ్రాడ్ గేజ్ లైన్ పనులు నిలిచిపోయాయి. 7. కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం 9 సంవత్సరాలైనా హైదరాబాదు నుండి రాయలసీమకు తరలించలేదు. 8.శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారం రాజధాని, హైకోర్టులలో ఒకదానిని రాయలసీమలో ఏర్పాటు చేయాలి. కానీ వీరి పాలనలో ఆ రెండింటిలో ఒకటి కూడా రాయలసీమలో ఏర్పాటు కాలేదు. 9. రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులైన తెలుగు గంగ, గాలేరు- నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులలో సింహభాగం పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయగా, తెలుగుదేశం పార్టీ, వైకాపా పాలనలో నిధులు లేక నత్తనడకన సాగుతున్నాయి. రాయలసీమకు తీరని ద్రోహం చేసిన పై మూడు పార్టీలను ఓడించి కాంగ్రెస్ ను గెలిపిస్తేనే రాయలసీమ అభివృద్ధి చెందుతుంది అని తులసి రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో విష్ణు ప్రీతం రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ ,పిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామలమ్మ ,పిసిసి మాజీ ఉపాధ్యక్షురాలు సుజాత రెడ్డి ,జాతీయ విద్యార్థి యూనియన్ ఉపాధ్యక్షులు ధ్రువ కుమార్ రెడ్డి ,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లెం విజయభాస్కర్, ప్రొద్దుటూరు అసెంబ్లీ కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్య శర్మ, డిసిసి ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్ ,బి సి జిల్లా అధ్యక్షులు చిన్న కుళ్లాయప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జానకి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సహాయం



**ప్రొద్దుటూరు, జనవరి 27(శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి 20 లక్షలు విలువచేసే 4 సెంట్ల స్థలం అందజేసి సహాయం చేశారు. శనివారం స్థానిక దువ్వూరు రోడ్డు లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రొద్దుటూరు ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు యూనియన్ తరపున భవన నిర్మాణానికి తనను సహాయం కోరగా వారికి 20 లక్షల విలువచేసే 4 సెంట్ల స్థలం పట్టా భూమి కొనుగోలు చేసి ఇచ్చామని, వారు నిర్మాణం మొదలుపెడితే మరింత సహకరిస్తానని, 2024 ౨ 29 కాలంలో వారి సంక్షేమం, అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వివరించారు. అదేవిధంగా పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి, ఆయన చేసిన పలు సేవా కార్యక్రమాల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇటీవల తల్లిదండ్రులు కోల్పోయిన ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుని పిల్లల చదువు, సంరక్షణ, వివాహ బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా వారి సహాయం కోసం ఎంపిపి శేఖర్ యాదవ్ 25,000, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి పోరెడ్డి సుజాత ఫౌండేషన్ తరపున 50,000 రూపాయల సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపవరం సర్పంచ్ మోష, టిటిడి బోర్డు మాజీ మెంబర్ మారుతీ ప్రసాద్, వైసీపీ కౌన్సిలర్లు, నాయకులు, ప్రొద్దుటూరు ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలు సంపాదించాలన్నదే జగన్ ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, జనవరి 27(శ్రీచక్ర) :**

మహిళల ఆర్థికాభివృద్ధికి జగన్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ఎన్జీవో హోం లో రాష్ట్ర ప్రభుత్వం తరపున కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి, సామాజిక గౌరవం కోసం వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. విద్య, ఆరోగ్యం కోసం ఎంతో ఖర్చు చేస్తోందని తెలిపారు. మేలు చేసిన ప్రభుత్వాన్ని ప్రజలు తిరిగి ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ జయంతి, వైసీపీ నాయకులు, లబ్ధి దారులు పాల్గొన్నారు.

## డా. కొప్పుల విజయ్ కుమార్‌కు బెస్ట్ ఇంటర్నేషనల్ సోషియల్ అవార్డు



**కడప సిటీ, జనవరి 27(శ్రీచక్ర) :**

కడప పట్టణం వాసి సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మెన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ కు అరుదైన గౌరవం దక్కింది. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు శనివారం తమిళనాడులోని హోసూర్ లో జరిగిన కార్యక్రమంలో లీగల్ అవేర్ నెస్ అండ్ సోసియల్ సర్వీస్ కు సంబందించి విజయ్ కుమార్ గారు చేసిన సేవలకు గాను ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడేమి బోర్డు అడ్వయిజర్ మాస్టర్ బాబు విజయన్, తమిళనాడు మాజీ ఎమ్మెల్యే డా. మనోకరణ్, ఏపీ రిటైర్డ్ జడ్జి డా. హరిదాస్, ఆంకాలాజీ థెరపిస్ట్ డా. శివప్ప కేపీ చేతుల మీదుగా " బెస్ట్ ఇంటర్నేషనల్ సోసియల్ అవార్డు ఇన్ హ్యూమన్ రైట్స్ " ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ తాను సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ లో నేషనల్ ఛైర్మెన్ గ విధులు నిర్వహిస్తూ, ఎంతోమందికి సామాజిక, న్యాయ విభాగల్లో ఎన్నో రకాలుగా సహాయ, సహకారాలు అందించడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తమ ప్రతినిధులు న్యాయ, సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ భాధితులకు అండగా ఉండి ,తాము భాధితుల పక్షాణ నిలబడి నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్ లో కేసులు వేసి ,త్వరగా న్యాయం జరిగే విధంగా కృషి చేస్తున్నామన్నారు. తమ సంస్థ ద్వారా అన్నీ జిల్లాలో ఎంతోమందికి న్యాయ సహాయం అందిస్తూ, రాజ్యాంగం, చట్టాలను వాటి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తూ, చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. అంతేకాకుండా ఎంతోమంది నిరుపేదలకు, నిరాశ్రాయులకు అనేక రకాలుగా అండగా ఉంటూ, సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం వల్లనే ఈరోజు ఈ అరుదైన గౌరవం రావడానికి కారణం అయిందన్నారు. తనకు ఇంతటి గొప్ప గుర్తింపు రావడానికి సహాయ సహకారాలు అందించిన మిత్రులకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## సివిల్ సప్లై డిఎంను తక్షణం విధుల నుంచి తప్పించాలి:ఏఐటీయూసి




**కడప సిటీ, జనవరి 27(శ్రీచక్ర) :**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పౌర సరఫరాల శాఖ ద్వారా అందించే సరుకులు, బియ్యము, కందిబ్యాడలు, చక్కెర, గోధుమపిండి, రాగులు లబ్ధిదారులకు అందించ కుండానే బ్లాక్ మార్కెట్ కు తరలించి లక్షల రూపాయలు సొమ్ముచేసుకుంటున్న సివిల్ సప్లై అధికారుల పైన చర్యలు తీసుకోవాలని, సంవత్సరాల తరబడి కొన్నసాగుతున్న సివిల్ సప్లై డిఎంగా అర్జున్ రావును తక్షణం విధుల నుంచి తప్పించాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కే.సి.బాదుల్లా డిమాండ్ చేశారు. శనివారం స్థానిక హోచ్మీన్ భవన్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ రైలు వ్యాగన్ నుంచి సివిల్ సప్లై గోడౌన్ కు చేరిన సరుకులను డీలర్లతో మీలాకాత్ అయి సరఫరా చేయకుండానే సరఫరా చేసినట్టు చూపించి లారీలు లారీలు బియ్యాన్ని బ్లాక్ మార్కెటు తరలించి లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. సివిల్ సప్లై గోడౌన్లో వివరాలను డిఎం కార్యాలయంలోని రికార్డులను విజిలెన్స్ అధికారులు తనికి చేసి వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం సివిల్ సప్లై గోడౌన్స్ లో ఉన్న మిగులు బియ్యాన్ని అన్నమయ్య జిల్లాకు లోడింగ్ చేసిన డబ్బులను హమాలీలకు ఇంతవరకు సివిల్ సప్లై అధికారులు చెల్లించకుండా కాలయాపన ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గోడౌన్స్ యందు పనిచేస్తున్న సిబ్బంది సంబంధించిన సరెండర్ లీవులు, టిఏ,డిఏ బిల్లులు చెల్లించాలని ఆర్థికంగా కుటుంబాల పోషణ కష్టమవుతున్నదని అధికారులు చుట్టూ తిరుగుతున్న సంవత్సరాల తరబడి చెల్లించకుండా ఎందుకు పెండింగ్లో ఉంచుతున్నారో అర్థం కావడం లేదన్నారు. గోడౌన్స్‌లోని హమాలీల పిఎఫ్ డబ్బులు కావాలని దరఖాస్తు చేసుకున్న కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని, చనిపోయిన హమాలీల పిఎఫ్ డబ్బులు వారి కుటుంబాలకు అంధక మురిగిపోతున్న కనికరించడం లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కే. లింగన్న పాల్గొన్నారు.

## సేవ చేసేందుకే అన్నదానం ఎంచుకున్న

**ప్రొద్దుటూరు, జనవరి 27(శ్రీచక్ర) :**

రాష్ట్ర బిసి నాయకులు, ప్రొద్దుటూరు శ్రీ కృష్ణాలయం చైర్మన్, జిల్లా షూటింగ్ బాల్ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డు లోని అన్వర్ థియేటర్ వద్ద దాదాపు 800 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ ధనం ఎంత సంపాదించిన ప్రజలలో గుర్తింపు రాదని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తేనే ప్రజలు మనను గుర్తుంచుకుంటారని వివరించారు. గత 2 సంవత్సరాలుగా తాను ప్రతి శనివారం, పౌర్ణమి రోజు అన్నదానం నిర్వహిస్తూ ప్రొద్దుటూరు పట్టణానికి వివిధ రకాల పనుల నిమిత్తం వచ్చే పేదవారికి సమయానికి ఆహారం అందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, ఎల్ఐసి ఏజెంట్ మొండెం రామయ్య యాదవ్, శనివారం సుబ్బరాయుడు యాదవ్, జయచంద్ర యాదవ్, సంగటి రవీంద్ర యాదవ్, సీతంపల్లి రమణ, బంగి శివ ప్రసాద్, నేలటూరు దస్తగిరి ఆర్.ఎం.పి. వేలటూరు టైలర్ దస్తగిరి, గంగాధర్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, నల్లం రవిశంకర్, ఈశ్వర్ రెడ్డి, ఏసు నాథ్ రెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు.



# అర్బన్ హెల్త్ సెంటర్లకు కేంద్రం నిధులైతే వైసీపీ రంగు లెందుకు

**ప్రొద్దుటూరు, జనవరి 27(శ్రీచక్ర) :**

స్థానిక త్రీ టౌన్ పోలీసు స్టేషను సమీపంలోని అర్బన్ హెల్త్ సెంటర్ కు వేసిన వైసీపీ రంగులు తొలగించాలని బిజేపి ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం ఈ విషయమై ఆయన బిజేపి నాయకులతో కలిసి ఆ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అక్కడి నుండే చెరవాణి ద్వారా ప్రొద్దుటూరు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మునిరత్నానికి ఈ విషయమై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి చేశాం అంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు, ఉచిత పబ్లిసిటీ చేసుకుంటున్న వైసీపీ ప్రభుత్వం, కేంద్ర నిధులతో నిర్మించిన అర్బన్ హెల్త్ కేర్ సెంటర్ లకు వైసిపి జెండా రంగులు అద్దటం ఏమిటని ప్రశ్నించారు. కేంద్రంలోని తమ బిజెపి ప్రభుత్వం నిధులతో అర్బన్ హెల్త్ కేర్ సెంటర్లు నిర్మించారని, అందులోని ఉద్యోగులకు కూడా జీతభత్యాలు కేంద్ర ప్రభుత్వమే సెంట్రల్ ఫండ్స్ ద్వారా విడుదల చేస్తుందని, అయితే వీటికి డాక్టర్ వైయస్సార్ అర్బన్ హెల్త్ కేర్ సెంటర్లుగా వైసిపి ప్రభుత్వం నామకరణం చేసిందని, కడప జిల్లా వ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా ప్రత్యేకించి ప్రొద్దుటూరులో దారుణాలు అక్రమాలు పెరిగిపోయాయని,



అర్బన్ హెల్త్ కేర్ సెంటర్ లకు వైసిపి జెండా రంగు పులమటం, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టటం సబబు కాదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షులు వంకదారి నరేంద్ర రావు, ప్రధాన కార్యదర్శి పరమేశ్వర రావు, రూరల్ మండలాధ్యక్షుడు కంబగిరి, కడప జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ నరేష్ కుమార్, రాష్ట్ర మహిళా కార్యవర్గ సభ్యురాలు శివ కళ్యాణి, జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ ప్రకాష్, నాయకులు వెంకటసుబ్బయ్య, రవితేజ, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు అండగా నిలుస్తున్న డ్వాక్రా రుణాలు

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి




**పొద్దుటూరు, జనవరి 27(శ్రీచక్ర) :**

రాష్ట్రంలో మహిళలలకు ఆసరాగా నిలుస్తున్న రుణాలు మాఫీ చేసిన జగన్మోహన్ రెడ్డిని గుర్తించి గెలిపించుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 10 11 12 13 20 వార్డులో మరియు దొరసానిపల్లి గ్రామపంచాయతీలలో ఉప్మా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్సార్ ఆసరా సంబరాలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను దృష్టిలో పెట్టుకొని ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు నాలుగు విడతలుగా డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేశారని తెలిపారు పొద్దుటూరు నియోజకవర్గంలో మొత్తం 160 కోట్లు అసలు 40 కోట్ల వడ్డీ చెల్లించిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. 2014-190 కాలంలో డ్వాక్రా రుణాలు 11600 కోట్లు మాఫీ చేశానని హామీ హామీ ఇచ్చి మోసం చేసిన వైనాన్ని గుర్తు చేశారు అలాగే అనేక సంక్షేమ పథకాల ద్వారా నేరుగా మహిళల ఖాతాలలో నగదు జమ చేశారని వివరించారు. ఈ సంక్షేమ పథకాల వల్ల ప్రతి కుటుంబానికి 5 పథకాలను వివరించారు. విప్లవాత్మక మార్పులు నాడు నేడు పథకం ద్వారా పాఠశాలల రూపు రేఖలు మార్చారన్నారు. పింఛన్లు 2000 నుంచి 3000 వరకు పెంచిన సంగతిని గుర్తు చేశారు. 24 వేల ఇంటి పట్టాలు మంజూరు చేశామన్నారు. 25 లక్షలతో ఆరోగ్యశ్రీ కార్డును మెరుగుపరిచామన్నారు. అన్ని సంక్షేమ పథకాలతో మేలు చేసిన ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకోవాలని చంద్రబాబు చెప్పే మోసపూరితమైన వాగ్దానాలను నమ్మి మోసపోకండి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్, వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు, కోనేటి సునంద, కౌన్సిలర్లు నూక నాగేంద్రారెడ్డి, కమాల్ భాష, దొరసానిపల్లి చౌటపల్లి సర్పంచులు ఆరవ ఈశ్వరమ్మ మునివర్ మార్తల చంద్రబాబు రెడ్డి వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుల్ రెడ్డి ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి ఎంపీటీసీ మేరీ తదితరులు పాల్గొన్నారు.

## సంఘీ అంటూ రజనీకాంత్‌పై విమర్శలు

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి ఐశ్వర్య రజినీకాంత్ డైరెక్ట్ చేస్తున్న లాల్‌సలామ్ . విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ఐశ్వర్య రజినీకాంత్ ప్రమోషన్స్ వేగం పెంచింది. రిపబ్లిక్ డే కానుకగా ఈ సినిమా ఆడియో లాంఛ్ ఈవెంట్ చెన్నైలో గ్రాండ్‌గా జరిగింది. అయితే ఈ ఈవెంట్‌లో ఐశ్వర్య మాట్లాడుతూ.. రజినీకాంత్ పై వస్తున్న ట్రోల్స్‌పై తాజాగా స్పందించింది. సోషల్‌మీడియాలో మా నాన్న 'సంఘీ' అంటూ కామెంట్స్ వస్తున్నాయి. నిజానికి సోషల్‌మీడియాకు నేను చాలా దూరంగా ఉంటా.. ఆన్‌లైన్ నెగెటివిటీ గురించి నా టీమ్ తరచూ చెబుతుంటుంది. అలాగే నాన్నగారి పై వస్తున్న నెగటివిటీ గురించి కూడా నా టీమ్ ద్వారా తెలుసుకున్నాను. మేమూ మనుషులమే. మాకూ భావోద్వేగాలు ఉంటాయి. ఈ మధ్యకాలంలో నా తండ్రిని 'సంఘీ' (హిందుత్వ ఐడియాలజీని ఫాలో అయ్యేవారు) అంటూ విమర్శలు చేస్తున్నారు. అయితే 'సంఘీ' అంటే మొదట్లో నాకు కూడా తెలిదు. కానీ తర్వాత దానికి అర్థం తెలుసుకున్నా. ఒక రాజకీయ పార్టీ(బీజేపీ)కి మద్దతు ఇచ్చేవారిని 'సంఘీ' అని పిలుస్తారని తర్వాత తెలుసుకున్నాను. రజనీకాంత్ సంఘీ కాదు. నాన్న అలాంటి వారే అయితే లాల్ సలామ్ చిత్రంలో మొయినుద్దీన్ భాయ్ పాత్రలో నటించే వారే కాదు. దయచేసి ఇలాంటివి ఆపండి అంటూ ఐశ్వర్య చెప్పింది.

## బీసీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం





**ప్రొద్దుటూరు, జనవరి 27(శ్రీచక్ర) :**

బిసిలకు న్యాయం చేసింది తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే అని టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం నియోజకవర్గ స్థాయిలో జయహెూ బీసీ కార్యక్రమం ఆయన అధ్యక్షతన స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు అధికారం ఇచ్చింది, బీసీలకు న్యాయం చేసింది, తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, బీసీలను అన్ని రకాలుగా అనగదొక్కాలని ఈ కక్షపూరిత జగన్ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని విమర్శించారు. రాష్ట్రంలో జగన్ పాలన, ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే రాచమల్లు పాలన బీసీలకు అన్యాయం జరిగేలానే ఉన్నది తప్ప ఒక బీసీ కూడా అభివృద్ధి చెందిన దాఖలాలు లేవన్నారు. ప్రొద్దుటూరులో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించినందుకు బీసీ నేత నందం సుబ్బయ్యని హత్య చేశారని, అలాగే మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్న బీసీ మహిళను కేవలం పేరుకు మాత్రమే చైర్ పర్సన్ గా చేసి, పాలన మొత్తం ఎమ్మెల్యే కనుసన్నల్లో సాగిస్తున్న వైనం మన ప్రొద్దుటూరులో జరుగుతుందని విమర్శించారు. బీసీలు మేల్కొనవాల్సిన సమయం వచ్చిందని, బీసీలకు సముచిత న్యాయం అందించే తెలుగుదేశం పార్టీని ప్రొద్దుటూరులో మరియు రాష్ట్రంలో గెలిపించుకొని రాజ్యాధికారం బీసీల చేతుల్లోకి మరలా వచ్చేలా చేసుకోవాలని పిలుపునిచ్చారు. బీసీలకు రాజ్యాధికారం అందేలా, బీసీలు ఎన్ను కోబడిన సీట్లలో వారిచే పరిపాలన సాగేలా చేస్తానని, వారి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, బిసి ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా వెల్లువలో జగన్ కొట్టుకుపోవడం ఖాయం

**అనంతపురం, జనవరి27(శ్రీచక్ర) :**

వైసీపీ ప్రభుత్వం బిందుసేద్యాన్ని పక్కన పెట్టిందని టీడీపీ నేత పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం నాడు ఉరవకొండలో 'రా.. కదలి రా' సభ నిర్వహించారు ఈ సభలో టీడీపీ అధినేత చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... ఈ సభలో ప్రజా వెల్లువ చూస్తేనే రాబోయే ఎన్నికల్లో ఏం జరుగుతోందో తెలుస్తోందన్నారు. అనతంపురం జిల్లాలో ఎగిరేది టీడీపీ, జనసేన జెండాలేనని స్పష్టం చేశారు. ఉరవకొండలో అందించిన సేవలకు సంతృప్తిగా ఉందన్నారు. నీళ్లు ఇస్తే రతనాలు పండించగలమని గతంలో రుజువు చేశామన్నారు. రాయలసీమకు నీళ్లు ఇస్తే మా తలరాతలు మారతాయని చెప్పారు. కరువుతో పోరాడిన ధైర్యం సీమ రైతులకు ఉందని.. టీడీపీ హయాంలో అనేక ప్రాజెక్టులు పూర్తి చేశామని పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు.

## కడపలో ఏపీ బిసి విద్యుత్ ఉద్యోగుల మహాసభలు



**ప్రొద్దుటూరు, జనవరి 27(శ్రీచక్ర) :**

రేపు కడపలో ఏపీ విద్యుత్ బిసి ఉద్యోగుల 18వ రాష్ట్ర మహాసభలు జడ్పీ హాల్ నందు నిర్వహిస్తున్నామని సంఘ ప్రెసిడెంట్ పీవీ మురలీమోహన్ తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం వారి 18వ రాష్ట్ర మహాసభలు ఈనెల 29వ తేదీన కడప నగరంలోని జడ్పీ హాల్ నందు జరగనున్నాయని, మొట్ట మొదటి సారి కడప వేదికగా ఈ మహాసభలు జరుగుతున్నట్లు, కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు జీకే వీరభద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ విచ్చేస్తున్నారని వివరించారు. తమ ప్రధాన డిమాండ్లైన కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సిపిఎస్ రద్దు చేయాలనే అంశాలపై చర్చ, అనంతరం 20204 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ బిసి సంఘ ఉద్యోగ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఓం మండలి ఆధ్వర్యంలో మహా మిలన మేళ



**ప్రొద్దుటూరు, జనవరి 27(శ్రీచక్ర) :**

ఓం మండలి శివశక్తి అవతార్ సేవా సంస్థాన్ ఛత్తీస్ ఘడ్ వారి ఆధ్వర్యంలో నేడు తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపంలో మహా మిలన మేళ శివ బోళానాధుని సత్సంగం నిర్వహిస్తున్నామని ప్రచారక్ తిరుపతయ్య, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ అన్నారు వెంకట సుబ్బయ్య తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ఓం మండలి వ్యవస్థాపకులు భగవత్ స్వరూపిని పూజ్య దేవకీ మాతాశ్రీ ఆధ్వర్యంలో సర్వేశ్వరుని దివ్య అవతరణ, సందేశం, ఆశీస్సులు, సామూహిక ఓంకార ధ్యానం, లింగాభిషేకం, భక్తి జ్ఞాన ప్రసంగాలు, వందేమాతర గేయాలాపన, భోజన స్వీకరణ, అనంతరం శోభా యాత్ర నిర్వహిస్తున్నామని వివరించారు.

## కొత్త పథకాలతో దోపిడీకి సిద్ధం

**నెల్లూరు, జనవరి27(శ్రీచక్ర) :**

రాష్ట్రంలో కొత్త కొత్త దోపిడీ పథకాలకు తెర తీస్తున్నారని మాజీమంత్రి, ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఫిబ్రవరి చివరిలో ఎన్నికల షెడ్యూల్ వస్తుంటే మొదటి వారంలోనే లక్షాముప్పైవేల ఎకరాల దోపిడీకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రా-కదలిరా కార్యక్రమం ద్వారా నెల్లూరు వేదికగా రాష్ట్రంలో సాగుతున్న అప్రజాస్వామిక పాలనని ఎండగడతామని హెచ్చరించారు. ఆనాడు నందమూరి తారక రామారావు ఇచ్చిన రా-కదలి రా అంటూ ఇచ్చిన పిలుపు ఇప్పుడు గుర్తొస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు తమకు జరిగిన అన్యాయాలు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూముల సర్వే పేరుతో పేద ప్రజల భూములు దోచేస్తున్నారన్న ఆనం.. రైతుల్లో ఆవేదన, ఆందోళన, అక్రందన ఉందని స్పష్టం చేశారు. ఆనం.. స్పెషల్ చీఫ్ సెక్రటరీ స్థాయి అధికారులు, మేము చేయలేమని చెబితే వారిని సస్పెండ్ చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్ని÷ర్ అయ్యారు. తమకూ చీఫ్ విప్, స్పీకర్ ఆఫీస్ నుంచి నోటీసు వచ్చిందని, వెంటనే స్పందించమని తిరిగి నోటీసు ఇచ్చారని చెప్పారు. అంతే కాకుండా ఒరిజినల్ డాక్యుమెంట్స్ పంపమని అడిగామన్నారు. పార్టీ పరంగా చంద్రబాబు ఆదేశాలు, లీగల్ సూచనలు మేరకు నిర్ణయం తీకుంటామని వివరించారు. మూడు సంవత్సరాల క్రితం గంటా శ్రీనివాస్ రాజీనామా ఇస్తే, ఇప్పుడు ఆమోదించారని పేర్కొన్నారు.

## అమెరికాలో అరెస్ట్ అంటూ పోస్టులు

**అమరావతి, జనవరి27(శ్రీచక్ర) :**

వైసీపీ ఆకతాయిలు కొంతమంది ఆ పార్టీకి అనుకూలంగా పోస్టులు పెడుతూ టీడీపీ నేతలపై సోషల్ మీడియాలో వ్యంగ్యంగా ప్రచారం చేస్తున్నారు. నారా లోకేష్, టీడీపీ నేతలు వీరిని పలుమార్లు హెచ్చరించినా వైసీపీ పద్ధతి మాత్రం మారడం లేదు. ఈ నేతలపై నారాలోకేష్, టీడీపీ నేతలు పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా సరైన రీతిలో చర్యలు తీసుకోవడం లేదు. ఇదే అదునుగా వారు రెచ్చిపోతున్నారు. ఆకతాయులు మరోసారి రెచ్చిపోయి లోకేష్‌పై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టారు. అమెరికాలో లోకేష్‌ను అరెస్ట్ చేశారని కొంతమంది వైసీపీ కి చెందిన వారు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంపై లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాలో మనీ లాండరింగ్ అరెస్ట్ అయినట్లు జరుగుతున్న ప్రచారంపై తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ స్పందించారు. హైదరాబాద్ నుంచి గన్నవరానికి లోకేష్ చేరుకున్నారు. అమెరికాలో మనీ లాండరింగ్ కేస్‌లో అరెస్ట్ చేసింది నన్నా... జగన్ రెడ్డినా.. జగన్ కూతురునా... భారతి రెడ్డినా.. నా మీద సోషల్ మీడియాలో ట్రోల్ చేసిన గాడిదలను అడగండి.. అందరూ జగన్ లాగా దొంగలు ఉండరని నారా లోకేష్ హెచ్చరించారు.

# ఆత్మకూరును మొదటి పది స్థానాల్లో నిలబెట్టడమే నా బాధ్యత






- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి
- వైఎస్సార్ ఆసరా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి
- రూ.4.71 కోట్ల వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కు అందచేత

**ఎస్‌పేట. జనవరి 27 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ సారధ్య ప్రభుత్వాన్ని ప్రజలంతా మళ్లీ ఆశీర్వదించాలని, జగనన్న ఆశీస్సులతో ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని స్థానాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపే బాధ్యత నేను తీసుకుంటానని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ఏఎస్ పేటలో శనివారం వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత సంబరాలకు ఎమ్మెల్యే మేకపాట విక్రమ్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, అధికారులు ఘన స్వాగతం పలుకగా వైఎస్సార్ ఆసరా సభా ప్రాంగణం వరకు కోలాట నృత్యాలు చేస్తూ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వలన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి ప్రజాప్రతినిధులు , నాయకులతో కలసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి అక్కచెల్లెమ్మలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు 14 రకాల పథకాలు అందచేశారని, ఈ పథకాలు పొందేందుకు ఏ మహిళ ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని అన్నారు . గతంలో జగనన్న మీకు సంక్షేమాన్ని చేస్తానని చెప్పి ఓటు అడిగినప్పుడు రాష్ట్ర ప్రజలందరూ కలసి 151 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించారని, ముఖ్యమంత్రి అయిన తరువాత ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చి ఆయన మళ్లీ ఓటు అడుగుతున్నారని, ఈ సారి ప్రజలంతా కలిసి 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. సంక్షేమ పథకాలు అందుకున్న అక్కచెల్లెమ్మలు జగనన్న సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికి వివరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. గతంలో 2014లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం హామిలను అమలు చేయకపోవడంతో పడిన ఇబ్బందులను గుర్తించి 2019లో జగనన్న చెప్పిన మాటను నమ్మి ఆయనను ముఖ్యమంత్రిని చేశారని, ఇచ్చిన ప్రతి హామిని జగనన్న నెరవేర్చి 2024లో మళ్లీ ఓటు అడిగేందుకు వస్తున్నారని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో తెచ్చిన సంస్కరణల్లో ముఖ్యమైనవి వాలంటీర్, సచివాలయ వ్యవస్థలేనని, ఈ వ్యవస్థలతో ప్రజలందరికి ఒక్క రూపాయి అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు అందుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి పాలనతో ప్రతి గ్రామంలో మార్పు జరుగుతుందని, సంక్షేమ ప్రభుత్వం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, జగన్నన కోరుకుంటున్నట్లు 175కు 175 స్థానాల్లో విజయం సాధించేలా ఆశీర్వదించా లని కోరారు. అనంతరం ఏఎస్ పేట మండలానికి వైఎస్సార్ ఆసరా రూ.4.71 కోట్ల నమూనా చెక్కును లబ్దిదారులకు అందచేశారు.

## రా కదలిరా విజయవంతం చేయండి

**మండల అబ్జర్వర్ గంగరాజు యాదవ్**



**ఉదయగిరి/వరికుంటపాడు, జనవరి 27 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలంలోని తిమ్మారెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రా కదలిరా కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అబ్జర్వర్ గంగరాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28వ తారీఖున నెల్లూరులో జరగనున్న రా కదిలి రా కార్యక్రమం పై మండలంలోని నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు అభిమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామంలో నుంచి నాయకులు కార్యకర్తలు ఏకమై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించే రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామానికి వాహనాలు కూడా సమకూర్చడం జరుగుతుందని స్థానిక మండల నాయకుల ఆధ్వర్యంలో తెలియజేయడం జరిగింది. దాదాపుగా మండలం నుంచి సుమారు 30 వాహనాలతో 500 పైచిలుకు నాయకులు కార్యకర్తలతో రా కదలిరా కార్యక్రమానికి వెళ్లనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కన్వీనర్ మధుసూదన్ రావు క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ , వేమూరి మధు,మాజీ మండల ప్రధాన కార్యదర్శి రాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు లాబాన్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయి కబడ్డీ విజేత ఉదయగిరి



**ఉదయగిరి/వింజమూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**

వింజమూరు వేదికగా ఆడుదా ఆంధ్ర కబడ్డీ ఫైనల్ లో జలదంకి జట్టుపై ఉదయగిరి జట్టు గెలుపొంది ప్రథమ స్థానం కైవసం చేసుకుని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది. జలదంకి జట్టు ద్వితీయ స్థానము . సీతారాంపురం జట్టు తృతీయ స్థానము కైవసం చేసుకున్నాయి వరుసగా. బాలికల విభాగంలో కలిగిరి ప్రథమ స్థానము వరికుంటపాడు ద్వితీయ స్థానం వింజమూరు తృతీయ స్థానము కైవసం చేసుకున్నాయి. పై పోటీలకు న్యాయ నిర్ణీతలుగా ప్రభాకర్ రెడ్డి వెలుగోట కృష్ణ తిరుపాల్రెడ్డి అంజయ్య జెడి సురేష్ రవి రోషి రెడ్డి భాష హర్ష రమేష్ సుమలత రజిని విలాసిని స్పందన వ్యవహరించారు. గెలుపొందిన జట్లకు ఎంపిడిఓ సాయికుమార్ సార్ మరియు సీనియర్ క్రీడాకారుడు బలుమూరు సుబ్బారావు గెలుపొందిన విజేతలకు కప్పులను బహుమతులను అందజేశారు.

## ఉత్తమ సంక్షేమ అధికారిగా అవార్డు పొందిన వెంగళరావు

**ఉదయగిరి/వింజమూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**

వింజమూరు లోని బీసీ కళాశాల బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి పి వెంగళరావు ఉత్తమ సంక్షేమ అధికారిగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డు అందుకున్నారు శుక్రవారం నాడు నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ హరి నారాయణన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వసతి గృహంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కలుగజేస్తూ వారి విద్యాభివృద్ధికి కృషి చేసినందువల్ల ఈ అవార్డు అందజేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో పలువురు అధికారులు సిబ్బంది మరియు నాయకులు తదితరులు ఆయనను అభినందించారు.



## ఓటమి కాదు.. ప్రజాతిరుగుబాటు ఊహించిన జగన్

- తరిమి కొడతారనే భయంతో తప్పుకుంటానంటూ కథలు
- నిన్ను ఎప్పుడు గద్దె దించి రాష్ట్రాన్ని బాగు చేసుకుందామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు.
- బొల్లినేని వెంకట రామారావు

**ఉదయగిరి/వింజమూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**

ఓటమి కాదు.. ప్రజాతిరుగుబాటు ఊహించిన జగన్ ఇప్పటికిప్పుడు ఎన్నికలొస్తే దిగిపోవడానికి ఎంత మాత్రం ఆలోచించనని నిన్న జగన్ రెడ్డి చెబుతున్నారని మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొల్లినేని వెంకటరామారావు పేర్కొన్నారు. శుక్రవారం నాడు వింజమూరు మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓడిపోతారనే భయంతో దిగిపోతా అనడం లేదు.అస్తవ్యస్థమైన, దిక్కుమాలిన పాలనపై ప్రజల్లో వస్తున్న తిరుగుబాటును ఊహించి తప్పుకుంటానంటూ కథలు చెబుతున్నారని అన్నారు. 2021లో.. నా వెంట్రుక కూడా పీకలేరు అన్నావ్. 2022లో.. నన్నే నమ్మండి అన్నావ్ 2023లో.. మిమ్మల్నే నమ్ముకున్నా అన్నావ్. ఇప్పుడు 2024లో.. హ్యాపీగా దిగిపోతాను అంటున్నావ్. దిగిపోయినా సంతోషమే అనడం వెనుకా భారీ కారణం ఉందన్నారు. ఐదేళ్లుగా.. ప్రజల్ని, ప్రజా వనరుల్ని దోచుకుని దాదాపు రూ.4 లక్షల కోట్లు దోచుకున్నాడని తెలిపారు. ఆ డబ్బు మొత్తాన్ని సర్దుకోవడానికి, ఎక్కడికక్కడ సెటిల్ చేసుకోవడానికి అనేది ప్రజలందరికీ తెలుసు. మరోవైపు.. ఇప్పటికే దాదాపు రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారన్నారు. ఈ రోజుకీ అప్పు పుట్టకుంటే.. జీతాలిచ్చే పరిస్థితి కూడా లేని స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చాడని తెలిపారు. జగన్ రెడ్డి ఇప్పటి వరకూ అనుసరించిన విధానాలతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ రాలేదన్నారు. ఈ స్థితిలో రాష్ట్రాన్ని నడపడం ఎలాగో చేతకాదు.దాన్ని కవర్ చేసుకోవడానికి.. దిగిపోతున్నా.. సంతోషంగా దిగిపోతా అంటూ వాగుతున్నావ్ అన్నారు. అసలు నిన్ను ఎప్పుడు గద్దె దించి రాష్ట్రాన్ని బాగు చేసుకుందామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. విద్యా వ్యవస్థను నాశనం చేసిందెవరు జగన్ రెడ్డీ రూ.4 కోట్లు ఇండియా టుడేకి దారబోసి.. పెయిడ్ ప్రోగ్రాం ఏర్పాటు చేసుకున్నావ్.ఆ సభలో విద్యా వ్యవస్థ గురించి మాట్లాడడం మానేసి.. దిక్కుమాలిన రాజకీయ ప్రసంగాలిచ్చావ్ అన్నారు. నాణ్యమైన విద్యలో 2018 నాటికి 3వ స్థానంలో ఉంటే ఇప్పుడు 19వ స్థానానికి పడిపోయేలా చేసావ్ అన్నారు. 2022-23కి గాను కేంద్రం విడుదల చేసిన 'ఫౌండేషనల్ లెర్నింగ్ మరియు న్యూమరసీ నివేదిక' ప్రకారం దేశంలో ఏపీ 29వ స్థానంలోకి దిగజారిందనేది నిజం కాదా? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ అధీనంలోని 'ఆరా' సంస్థ నివేదిక ప్రకారం 8వ తరగతి విద్యార్థులు 2వ తరగతి లెక్కలు కూడా చేయలేకపోతున్నారని వెల్లడించింది. ఇదేనా విద్యా వ్యవస్థను ఉద్ధరించడమంటే? అని మండిపడ్డారు. మాట్లాడే ముందు కాసైనా ఆలోచించు.. అవసరమైతే సిగ్గుపడు జగన్ రెడ్డీ. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల్ బాబుయాదవ్, నియోజకవర్గ పరిశీలకులు వికాస్ హరికృష్ణ, వింజమూరు మండల పార్టీ అధ్యక్షుడు గొంగటి రఘునాథరెడ్డి మాజీ ఏం సి చైర్మన్ దంతలూరి వెంకటేశ్వరరావు పార్లమెంట్ కార్యవర్గ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గూడా నర్సారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీకుర్రి రవీంద్రబాబు అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## బెదిరించిన వారిపై కేసు నమోదు

- మేనేజర్ చిరంజీవి వెల్లడి



**సంగం, జనవరి 27 (శ్రీచక్ర) :**

సంగం పట్టణ పరిధిలోని గురుకుల పాఠశాల రోడ్డుకు అవతల పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన లేఅవుట్ మేనేజర్ దారకంపాటి చిరంజీవి తనను బెదిరించిన వారిపై కేసు నమోదు అయినట్లు తెలిపారు. ఫిర్యాదుదారుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈ లేఔట్ నిర్మాణం కొరకు రైతాంగము వద్ద పట్టా పొలాలు కొనుగోలు చేసి లేఅవుట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ లేఔట్‌కు సంబంధించి రౌడీ షీటర్ అయినా గుమ్మలపాటి మస్తానయ్య. మరో వ్యక్తి కొల్లూరు ప్రసాదు. పెరమణ గ్రామానికి చెందిన రేణుకా రెడ్డి అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు బాధితులు చిరంజీవి తెలిపారు. సంఘంలో నూతనంగా ఏర్పాటు చేసిన లేఅవుట్ పట్టా పొలము ఉన్న ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఉన్నదని అబద్ధము చెబుతూ నన్ను 50 లక్షల రూపాయలు డబ్బులు ఇవ్వాలని లేకుంటే నీమీద లోకాయుక్త కోర్టులో కేసు వేసి లే అవుట్ ను మోపించేస్తామని బెదిరించినట్లు బాధితుడు తెలిపారు. నువ్వు బ్లాక్ మెయిల్ చేసేటువంటి వారి కుటుంబ సభ్యులే తమకు పొలాలు అన్ని రిజిస్ట్రేషన్ చేయించారని ఆయన తెలిపారు. ఆ పొలములలో ప్రభుత్వ భూమి ఉంటే రిజిస్ట్రేషన్ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఎవరైనా ఒకటి రెండు సార్లు ఓపిక ఉంటారని మరి ఇబ్బందులు గురి చేయడం వల్ల బ్లాక్ మెయిలర్ పై కేసు పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఎస్సై కేసు నమోదు చేసినట్లు గాయత్రి చిరంజీవి తెలిపారు. ఈ విషయంపై ఇంతకు వదిలేది లేదని ఇలాంటి వారి వద్ద నుండి నష్టపోయినటువంటి బాధ్యతలు వద్ద కూడా వివరాలు సేకరించి పోలీసులకు అప్పగిస్తామని చిరంజీవి హెచ్చరించారు.

## మండల సర్వసభ్య సమావేశం

**ఉదయగిరి/వింజమూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**

వింజమూరు మండల సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది మండల పరిషత్ అధ్యక్షులు ఐ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్ని శాఖల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు ఆయా శాఖల అధికారులు తమ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధిని సభలో తెలియజేశారు సభ్యులు అడిగిన సమస్యలకు సమాధానం ఇచ్చారు కొందరు అధికారులు హాజరు కాకపోవడం గమనార్హం ఈ కార్యక్రమంలో ఏవో మురళీకృష్ణ సీనియర్ అసిస్టెంట్ చాంద్ బాషా ఎంపీటీసీ సభ్యులు సుమలత హైమావతి ప్రసన్న వంశీ ఉంటా రత్నమ్మ పల్లాల కొండారెడ్డి ఆనంగి రమణయ్య సాదం మౌనిక సర్పంచులు బుక్కాపురం సర్పంచ్ రసూల్ కాటేపల్లి సర్పంచ్ విజయలక్ష్మి మండల స్థాయి అధికారులు కాటం రమణారెడ్డి తదితరులు ఉన్నారు.



# అలుపెరుగని గళం విరామ మెరుగని పయనం...ముప్పవరపు

**ఉదయగిరి/వింజమూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**

భారతదేశపు ముద్దుబిడ్డ, మాజీ ఉపరాష్ట్రపతి, తెలుగు తేజం ముప్పవరపు వెంకయ్య నాయుడు ని పద్మ విభూషణ్ అవార్డుతో కేంద్ర ప్రభుత్వం సత్కరించటం తెలుగు రాష్ట్రాలలోని ప్రజలే కాక భారతదేశంలోని ప్రజలు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా దేశంలోని కాంగ్రెస్, కమ్యూనిస్టులు వంటి జాతీయ పార్టీల లోనే కాక తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి, ఏఐడీఎంకే, డిఎంకె, టిఎంసి, జనతాదళ్ వంటి అనేక ప్రాంతీయ పార్టీలలో కూడా శ్రీ వెంకయ్య నాయుడు కి ఆప్త మిత్రులు ,శ్రేయోభిలాషులు ఉన్నారనటం లో ఎటువంటి అతిశయోక్తి లేదు. స్వాతంత్రా నంతర భారత దేశ రాజకీయాలలో ఏటువంటి రాజకీయ నేపథ్యం లేకుండా ఒక సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి ఒక కుగ్రామం నుంచి వచ్చి స్వతంత్రంగా తన మేధాశక్తి తో నిర్విరామ కృషి తో భారతదేశ రాజకీయాలలో అంచెలంచెలుగా ఎదిగిన నికార్సైన రాజకీయ నాయకులలో ముప్పవరపు వెంకయ్య నాయుడు ఒకరు అనటంలో ఎటువంటి సందేహము లేదు. 1949 జూలై 1న ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లోని నెల్లూరు కు కూతవేటు దూరములో ఉన్న నాటి చవట పాలెం నేటి శ్రీరామ పురంలో వెంకయ్య నాయుడు శ్రీ ముప్పవరపు రంగయ్య నాయుడు మరియు శ్రీమతి రమణమ్మ కు జన్మించడం జరిగింది. వెంకయ్య నాయుడు కి ఊహ తెలియక ముందే తల్లిదండ్రులు ఇద్దరినీ కూడా పోగొట్టు కున్నప్పటికీ ఆనాడు ఉన్న పటిష్టమైన కుటుంబ వ్యవస్థకు నిదర్శనంగా మేనమామలు దగ్గరకు తీసి విద్యాబుద్ధులు నేర్పించడానికి నెల్లూరులోని పాఠశాలలో చేర్పించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థిగా ఉన్నప్పుడు ఆనాటి రాష్ట్రీయ స్వయం సేవక సంఘ ( ఆర్ ఎస్ ఎస్) ప్రచారక్ శ్రీ బోగాది దుర్గా ప్రసాద్ తో ( శ్రీ దుర్గా ప్రసాద్ గారు జై ఆంధ్ర ఉద్యమంలో బుల్లెట్ గాయాలతో అమరులు కావడం జరిగింది) పరిచయమై ఆర్ఎస్ఎస్ లో బాల్య స్వయంసేవక్ గా ఉంటూ తర్వాత రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం సీనియర్ ప్రచారకులు సోమేపల్లి సోమయ్య మార్గ దర్శకంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబివిపి) చేరి విద్యార్థి ఉద్యమాలలో విస్తృతంగా పాల్గొని అనేక ఉద్యమాలకు నేతృత్వం వహించి ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి 1975లో నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ కు వ్యతిరేకంగా పోరాటం చేసి జైలు జీవితాన్ని గడపడం జరిగింది. తర్వాత సంఘ పెద్దలు, మిత్రులు, శ్రేయోభిలాషుల సూచనలు, సలహాలు, ఆశీర్వాదంతో రాజకీయ రంగ ప్రవేశం చేసి 1975లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరపున ఒంగోలు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేయడం ఆనాడు పోటీలో ఓడి పోయినప్పటికీ ఒంగోలు పార్లమెంటు పరిధిలోని ఉదయగిరి నియోజకవర్గంలో వచ్చిన అత్యధిక మెజారిటీని మరియు ఉదయగిరి ప్రజల ఆదరాభిమానాలను గుర్తు పెట్టుకొని 1978లో ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు గా పోటీ చేసి అత్యధిక మెజారిటీతో శాసనసభకు ఎన్నికవ్వటం జరిగింది . ఉదయగిరి నియోజకవర్గం లో చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాల వలన ముఖ్యంగా నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే ఏ నియోజకవర్గంలో లేని విధంగా ప్రతి గ్రామానికి విద్యుత్తును తీసుకొని రావటం లో వెంకయ్య నాయుడు కృషి అమోఘమైనది తద్వారా 1983లో తిరిగి శాసన సభ్యులుగా ఆనాడు ముఖ్య మంత్రులు గా పనిచేసిన మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ,భవనం వెంకట్రాం మొదలైన వారు అసెంబ్లీలో వెంకయ్య నాయుడు ప్రసంగం అంటే చాలా ఏకాగ్రతతో ఎటువంటి ఆరోపణలు ఎదుర్కొన వలసి వస్తుందో అనే భయంతో ఉండే వారన్నటం లో అతిశయోక్తి లేదు. 1982లో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి వెంకయ్య నాయుడు ని పార్టీలోకి ఆహ్వానించి నప్పటికీ నమ్ముకున్న సిద్ధాంతాన్ని వదలకుండా బీజేపీ లోనే ఉంటూ 1983లో ఉదయగిరి నియోజకవర్గం లో బిజెపి అభ్యర్థి గానే ఎమ్మెల్యేగా గెలవడం జరిగింది. 1984లో నాటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రోత్బలం తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గా ఉన్న రామ్ లాల్ ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేసి నాదెండ్ల భాస్కర్ రావు ముఖ్యమంత్రి గా చేసినప్పుడు ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజా మద్దతును కూడగట్టి రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ గారితో తిరిగి సభలు, సమావేశాలు పెట్టి తన వాక్చాతుర్యము తో తిరిగి ఎన్టీఆర్ గారిని ఎన్నికల లో అఖండ మెజార్టీ తో గెలిపించి నప్పుడు ఎన్టీఆర్ వెంకయ్య నాయుడు ని రాష్ట్ర మంత్రివర్గంలో



చేరమని కోరినప్పటికీ సున్నితంగా తిరస్కరించి నటువంటి ఆదర్శ రాజకీయ నేత ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతీయ జనతా పార్టీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ యువ మోర్చా అధ్యక్షులు ,జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు జాతీయ అధ్యక్షులుగా అనేక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించిన వెంకయ్య నాయుడు భారతీయ జనతా పార్టీని వేరువేరుగా చూడలేం. భారతీయ జనతా పార్టీకి వెంకయ్య నాయుడు చేసిన సేవలకు నిదర్శనంగా నే పొరుగునే ఉన్న కర్ణాటక నుంచి మూడుసార్లు రాజ్యసభకు ఇక చేయటం జరిగింది. నాటి ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్ పాయ్ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత వెంకయ్య నాయుడు ని కేంద్ర మంత్రివర్గంలో తీసుకొని వారికి కేంద్ర మంత్రివర్గంలో ఏ శాఖ కావాలో అని అడిగినప్పుడు వెంకయ్య నాయుడు వ్యవసాయ శాఖ కానీ లేదా గ్రామీణ అభివృద్ధి శాఖ గాని అడగటం వారికి భారత దేశంలోని రైతుల ,వ్యవసాయం,, గ్రామాలు మరియు పేదల పట్ల ఉన్నటువంటి ఆప్యాయత మరియు ప్రేమను తెలియజేస్తాయి. అదే విధంగా పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రిగా నాటి పార్లమెంటులో అధికార ప్రతిపక్షాల మధ్య సత్సంబంధాల కై ఎంతో కృషి చేసి పార్లమెంటు సజావుగా జరిగే విధంగా చూసి ముఖ్యమైన బిల్లులను ఆమోదం పొందే విధంగా చూడటం జరిగింది. కేంద్రంలో అర్బన్ డెవలప్మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సినిమాటోగ్రఫీ వంటి అనేక శాఖలను కూడా సమర్థవంతంగా నిర్వహించిన మేదో సంపన్నుడు వెంకయ్య నాయుడు ఉప రాష్ట్రపతి హెూదాలో రాజ్యసభ చైర్మన్ గా ఐదు సంవత్సరములు రాజ్యసభలో కార్యకలాపాలను సమర్థవంతము గా నిర్వహించిన అపర చాణిక్యుడు వెంకయ్య నాయుడు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో నమ్ముకుని వెంట వచ్చినటువంటి అనేకమందికి రాజకీయంగా, ఆర్థికంగా, వ్యాపార పరంగా ,ఉద్యోగ పరంగా ,సహాయ సహకారాలు అందించి వారందరూ కూడా జీవితంలో స్థిరపడే విధంగా చేసిన దయార్థ హృదయుడు ముప్పవరపు వెంకయ్య నాయుడు ముఖ్యంగా కరోనా సమయంలో తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా తనకు పరిచయమున్న వ్యక్తులకు, మిత్రులకు ,బంధువులకు అందరికీ కూడా వ్యక్తిగతంగా ఫోన్ చేసి యోగ క్షేమాలు కనుక్కొని వారిలో ధైర్యాన్ని నింపి నటువంటి మహిమాన్వితుడు ముప్పవరపు వెంకయ్య నాయుడు త్వరలో అమృత కాల 75 వ జన్మ దినోత్సవాన్ని జరుపుకోనున్న భారతదేశపు ముద్దుబిడ్డ , ప్రజా నాయకుడు ముప్పవరపు వెంకయ్య నాయుడు ని భారతదేశపు రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభీషంతో సత్కరించడం ద్వారా నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎంతో సముచితమైన నిర్ణయం తీసుకున్నట్లుగా దేశ ప్రజలందరూ భావిస్తున్నారు. 9440450108 అని తిరుపతిశ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆచార్య ఏ బి ఆర్ ఎస్ ఎం రాష్ట్ర అధ్యక్షులు వై వి రామిరెడ్డి తెలిపారు.

# సామాజిక చైతన్య స్ఫూర్తి ప్రదాత భారతరత్న కార్పొరేట్ ఠాగూర్!

- **భీమవరం డివిజన్ నాయీ బ్రాహ్మణ సంఘం**

**భీమవరం, జనవరి 27 (శ్రీచక్ర) :**



సోషలిస్ట్ ఉద్యమ వ్యవస్థాపకులలో ఒకరు భారత దేశం లో అట్టడుగున ఉన్న ప్రజల సామాజిక చైతన్యం కోసం తన జీవితమంతా పోరాటం చేసిన సామాజిక చైతన్య స్ఫూర్తి ప్రదాత భారతరత్న కర్పూరి ఠాగూర్ అని పలువురు నాయకులు పేర్కొన్నారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాగూర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం భీమవరం మెంటే వారి తోటలో ఉన్న పట్టణ నాయి బ్రాహ్మ ణ సంఘ భవనంలో కర్పూరి ఠాగూర్ శతజయంతి ఉత్సవాలుతో కలిపి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మలువలస రఘుబాబు, భీమవరం డివిజన్ నాయి బ్రాహ్మణ ఉద్యోగ సంఘం అధ్యక్షులు ఎం శ్రీమన్నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ ఉద్యోగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం సత్యనారాయణ, సిహెచ్ బంగారురావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ వృత్తి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదగటం, దేశంలోనే ప్రప్రదంగా కుల గణన చేపట్టి ఓబీసీ రిజర్వేషన్ల కోసం ఆనాడే గట్టిగా పోరాడిన మహానేత కర్పూరీ ఠాగూర్ అని పేర్కొన్నారు. ఆయనకు భారతరత్న అవార్డు ప్రదానం చేసిన భాంత ప్రధాని నరేంద్ర మోడీకి నాయి బ్రాహ్మణ సంఘం కృతజ్ఞతలు తెలిపింది. అదేవిధంగా దక్షిణ భారతదేశంలోని నాద స్వర విద్వాన్ గా పేరుపొందిన దాలిపర్తి పిచ్చ హరి మనవరాలు హరికథ భగవతారని ఉమామహేశ్వరికి కూడా పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి నాయి బ్రాహ్మణ సంఘీయులు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు మలువ లస రాము, సిహెచ్ లెనిన్ బాబు, దుర్గారావు, వేపాడ పెద్ది రాజు, తుంపాల వెంకటరావు, పెదపూడి నాగేశ్వరరావు, ల ఫ్లీ శ్రీను ప్రముఖ సంగీత విద్వాంసులు పైడిరాజు, మల్లు వలస పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.కర్పూరి ఠాగూర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# అమ్మో పులి అడుగులు

- **అవి పులి అడుగులే ఫారెస్ట్ అధికారులు**
- **అప్రమత్తంగా ఉండాలని సూచన**

**దెందులూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**

మండలం పెరుగుగూడెం పొలాల్లో పులి అడుగు జాడలను గ్రామస్థులు శుక్రవారం గుర్తించారు. కొద్ది రోజులుగా జిల్లాలోని పలు గ్రామాల్లో పులి సంచరిస్తున్న ఆనవాళ్లను కనబడటంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పంటపొలాల్లో పులి అడుగు జాడలను గ్రామస్థులు కంటపడ్డాయి. కొద్ది రోజులుగా జిల్లాలోని పలు గ్రామాల్లో పులి సంచరిస్తున్న ఆనవాళ్లను కనుగొన్నారు. పెరుగుగూడెంలో యలమర్తి వేణుగోపాలరావుకు చెందిన మొక్కజొన్న, ఆయిల్పామ్, అరటి తోటలతో పాటు మురుగు కాలువ లో అడుగులను గుర్తించారు. దీనిపై అటవీ శాఖాధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ రేంజి అధికారి కుమార్ తదితరులు



ఘటనా స్థలానికి చేరుకుని పులి అడుగులను గుర్తించారు. అయితే పులి ఎప్పుడు సంచరిం చిందీ తెలియలేదు. ఆయా చోట్ల పశువులు ఉన్నా దాడు లు చేయకపోవడం గమనార్హం. గ్రామంలోని పొలాల్లో పులి సంచరించినట్లు తెలియడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రజల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



# శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఉత్సవాల్లో ప్రేక్షకులను అలరించిన కోమలిదేవి కూచిపూడి భరతనాట్యం

**భీమవరం, జనవరి 27 (శ్రీచక్ర) :**

పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం శ్రీశ్రీశ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి 60వ ,వార్షిక మహెూత్సవాల్లో విశాఖపట్టణానికి చెందిన చిన్నారి వేమిరెడ్డి కోమలిదేవి( 9సం. )చేసిన కూచిపూడి భరతనాట్యం ప్రేక్షకులను అలరించింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నాయకులు చిన్నారి కోమలిదేవిని సత్కరించారు.



# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి..ఐటీడీఏ పీవో కావూరి చైతన్య

- **84 కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు**

**చింతూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**



ఈనెల 31వ తేదీన విజయనగరం లోని సీతం ఇంజనీరింగ్ కాలేజ్ నందు రీజినల్ జాబ్ మేళా ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసినట్లు ఐటిడిఏ పీఓ కావూరి చైతన్య తెలిపారు.ఐటీ,ఫార్మా, రిటైల్, మెడికల్,ఆటోమొబైల్స్ మరియు ఇతర రంగాలకు సంబంధించిన 84 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొనున్నట్లు తెలిపారు.ఈ రీజినల్ జాబ్ మేళాను చింతూరు,వర రామచంద్రపురం,కూనవరం, ఎటపాక మండలాల్లోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిఓ చైతన్య పిలుపునిచ్చారు.విలీన మండలాల్లోని పదవ తరగతి, ఇంటర్మీడియట్,డిగ్రీ,ఇతరత్రా కోర్సులు చదివిన విద్యార్థులు ఈ జాబ్ మేళా లో పాల్గొని ఉద్యోగం సంపాదించుకోవాలని పి ఓ చైతన్య సూచించారు.ఉద్యోగం పొందిన వారికి నెలకి 10000 నుండి 30 వేల వరకు నెలసరి వేతనం ఉంటుందని తెలిపారు.ఈ జాబ్ మేళాకు హాజరు అయ్యే యువత వారి చదువుకు సంబంధించిన సర్టిఫికెట్స్,పాన్ కార్డ్,ఆధార్ కార్డ్ లతో హాజరు కావాలని తెలిపారు.జాబ్ మేళా గురించి మరిన్ని వివరాల కోసం 6304634447 సంప్రదించాలని తెలిపారు.

# చింతూరు క్రీడా మైదానంలో స్టేజ్ నిర్మాణం

- **లక్ష ఇరవై వేలు ఆర్థిక సాయం చేసిన సింగంశెట్టి దుర్గారావు**



**చింతూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**

చింతూరు శబరి ఒడ్డున గల క్రీడా మైదానంలో స్టేజి నిర్మాణం లేకపోవడంతో పలు టోర్నీ నిర్వాహకులు,క్రీడాకారులు ఇబ్బందికి గురయ్యారు. క్రీడాకారుల ఇబ్బంది గుర్తించిన హెూటల్ యజమాని సింగంశెట్టి.దుర్గారావు క్రీడా మైదానంలో స్టేజి నిర్మిస్తానని ముందుకు వచ్చారు. కీర్తిశేషులు వంగ వీటి.మోహన్ రంగ 34వ వర్ధంతి సందర్భంగా కోలా.కన్నయ్య జ్ఞాపకార్థం ఈ స్టేజిని నిర్మించడం జరుగుతుంది.ఈ నిర్మాణానికి అయ్యే లక్ష ఇరవై వేలు రూపాయలు దుర్గారావు వితరణ అందిస్తున్నారు.శనివారం క్రీడా మైదానం లో స్టేజి నిర్మాణానికి దుర్గారావు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగింది. క్రీడామైదానంలో స్టేజి నిర్మాణానికి ముందుకొచ్చిన దుర్గారావును క్రీడాకారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అక్బర్ అలీ,గణేష్,ప్రదీప్ కుమార్, జల్లి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిల్లీ రిపబ్లిక్తే పరేడ్ గ్రౌండ్లో దెందులూరు వాసి కొత్తపల్లి వినోద్

**దెందులూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీలో నిర్వహించిన పరేడ్లో యోగాసనాలు ప్రదర్శించిన ఏలూరు జిల్లావాసి మంచి ప్రతిభ కనబరిచారు. ఆయుష్మాన్ భారత్, ఆయుష్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ లో భాగంగా కొప్పాక ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల లో యోగా శిక్షకుడిగా వ్యవహరిస్తున్న వినోద్‌కి కేంద్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి అబ్దుల్ సాధిక్ ఖాన్ ఉత్త ర్వుల ప్రకారం రిపబ్లిక్ డే పరేడ్లో కొత్తపల్లి వినోద్ కుమార్ యోగా ప్రదర్శన ఇచ్చారు. కేంద్ర బృందం ఆయన్ని కేంద్ర ఆయుష్ మినిస్టర్ శరభానంద్ సోనోవాల్, ఆయుష్ శాఖ జోన్ 2 రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ కె వెంకటకృష్ణ, ఆయుష్ శాఖ కన్సల్టెంట్ డాక్టర్ రంగనాథ్ లు మెమొంటో, సర్టిఫికెట్ తో సత్కరించారు.

## భీమవరంలో.. ఎలక్ట్రీషన్ డే వేడుకలు



**భీమవరం, జనవరి 27 (శ్రీచక్ర) :**

ఎలక్ట్రిషన్ డే సందర్భంగా, భీమవరం మండలాల ఎలక్ట్రికల్స్ అండ్ ప్లంబర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భీమవరం చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం లో శని వారం వేడుకలు నిర్వహించారు. ముందుగా విద్యుత్ బల్బును కనుగొన్న శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ చిత్రపటానికి అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అంబళ్ళ శ్రీనివాసరావు, కింతాడ కృష్ణమోహన్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళికి వెలుగును చూపించిన శాస్త్రవేత్త థామస్ ఆల్వా ఎడిసన్ ను ఈ భూమి ఉన్నంతవరకు మరువలేమని, వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని, వారు కనిపెట్టిన మూలాధారమే ఈరోజు ప్రపంచమంతా వెలుగులతో, మనం అనేక రకాల అభివృద్ధితో వెలుగు నింపు కున్నామని, ఎంతోమంది ఈ ఎలక్ట్రికల్ రంగం ద్వారా ఉపాధి పొందుతున్నామని, గత ఐదు సంవత్సరాలుగా ఎలక్ట్రిషన్ డే నిర్వహించుకుని, ఎలక్ట్రీషియన్స్ మరియు ప్లంబర్స్ ను సత్కరించుకుంటున్నామని తెలిపారు. అసోసియేషన్ ద్వారా రాబోయే రోజుల్లో వృద్ధాప్యానికి చేరుకున్న సీనియర్ ఎలక్ట్రీషియన్, ప్లంబర్స్ ను ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు అల్లు శ్రీనివాస్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు జీవి నరసింహ రాజు, కార్యదర్శి కట్టా శ్రీనివాస్ గౌడ్ , కోశాధికారి సుంకర ఆంజనేయ వెంకటకృష్ణ, ఉపాధ్యక్షులు వూసల సుందర్రావు, అడపా రామకృష్ణ, కార్యదర్శులు సాగిరాజు నాగరాజు, దొడ్డిపట్ల అమ్మ రావ్, గొట్టుముక్కల కృష్ణంరాజు, మంద్రు ఆనంద్ కుమార్, మంగం రవికుమార్లు పాల్గొన్నారు.

## దెందులూరులో ఫిబ్రవరి ఒకటవ తేదీన సియం జగన్ పర్యటన

- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి
- ఐదులక్షల మంది పట్టేలా సభా ఏర్పాట్లు




**దెందులూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**

దెందులూరు నియోజకవర్గం ఎన్నికలకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరి స్పష్టం చేశారు. ఫిబ్రవరి ఒకటవ తారీఖున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచార సభకు రాబోతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరి సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి కోసం దెందులూరు నియోజకవర్గం ఎదురు చూస్తుందని నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజలకు మంచి చేశారని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గెలవబోతున్నారని ఎమ్మెల్యే కొఠారు ఆశాభావం వ్యక్తం చేశారు. దెందులూరు లోని సహారా ప్రాంగణంలో జరిగే ఈ సభకు సుమారు ఐదు లక్షల మందికి పైగా ప్రజలు కార్యకర్తలు అభిమానులు పాల్గొనబోతున్నారని ఆయన అన్నారు.

## పేదల ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్స్‌పై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష

**భీమవరం, జనవరి 27 (శ్రీచక్ర) :**



పేదలకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పక్రియను చేపట్టేందుకు అన్ని ముందస్తు చర్యలు పూర్తి చేయాలని సంబందిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి పేదల ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్స్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన నూతన ఫార్మేట్ ద్వారా లబ్ధిదారులను హక్కుదారులుగా రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియను పగడ్బందీగా రూపొందించాలన్నారు. జిల్లాలో అర్హత కలిగిన 76 వేల పట్టాదారులు ఉన్నారని, 62 వేలు మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన 14 వేలు మ్యాపింగ్ ప్రక్రియపై దృష్టి సారించాలన్నారు. ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పర్యవేక్షణకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు ఆయన తెలిపారు. తొలుత ప్రతి మండలంలో ఒకటి లేదా రెండు డమ్మీ రిజిస్ట్రేషన్ లను ప్రయోగాత్మకంగా చేసి పరిశీలించాలన్నారు. రిజిస్ట్రేషన్లను పొరపాటులకు తావులేని విధంగా, ఓటుకి రెండుసార్లు సరిచూసుకొని పక్కాగా రిజిస్ట్రేషన్ లను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కె.సంగీత్ మాధుర్, సూపరింటెం డెంట్ రాంబాబు, డిప్యూటీ తాహసిల్దార్ నాగార్జున, ఐటీ ప్రతినిధి భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్న దేవాలయ ధర్మాదాయ శాఖ కమిషనర్







**భీమవరం జనవరి 27 శ్రీ చక్ర**

రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ శనివారం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు, ఆలయ సహాయ కమిషనర్ ఎర్రంశెట్టి భద్రాజి పూర్ణకుంభం తో కమిషనర్ కు స్వాగతం పలికారు. ముందుగా శ్రీ సిద్ధి వినాయక ఆలయంలో పూజలు నిర్వహించి, అనంతరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ వేదపారాయనుదారులు వేద ఆశీర్వచనం అందచేసినారు. ఈ కార్యక్రమం లో దేవదాయ ధర్మదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ విజయరాజు, అసిస్టెంట్ కమిషనర్ సుబ్బారావు, దేవాదాయ తనిఖీదారు వెంకటేశ్వరరావు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు ధర్మకర్తలు ముత్యాల రామారావు, రామాయణం సత్యనారాయణ, చెల్లంకి శేషగిరి,మరియు ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజీ శేషవస్త్రం ప్రసాదాలు అందచేసినారు.

## శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామివారిని దర్శించుకున్న ఎండోమెంట్ కమిషనర్ సత్యనారాయణ





**భీమవరం, జనవరి 27 (శ్రీచక్ర) :**

భీమవరం గునుపూడిలో వేం చేసి యున్న పంచారామ క్షేత్రం శ్రీ సోమేశ్వ రజనార్థన స్వామి వార్లను శనివారం రాష్ట్ర దేవదా య ధర్మదాయ శాఖ కమీషనరు యస్. సత్యనారాయణ దర్శి ంచుకున్నారు. కమీషనర్‌కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వ దీంచినారు. ఈ కార్యక్రమం లో దేవాల య ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ యమ్. విజయరాజు,జిల్లా దేవదాయ శాఖ అధికారి,ఐ వి సుబ్బారావు, శ్రీ మా వుళ్ళమ్మ దేవస్థానం సహాయ కమిషనర్ ఎర్రం శెట్టి .భద్రాజీ, దేవాలయాల తనిఖీదారు వి.వెంకటేశ్వర రావు, ఆల య ఈవో



కృష్ణంరాజు దేవస్థానం ధర్మక ర్తల మండలి సభ్యులైన కూర్మదాసు సత్య శ్రీనివాస్, నాచు శ్రీవల్లి,లక్కు త్రిమూర్తు లు,నల్లం రఘుబాబు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, సోమాదుల లీలా ఈశ్వరి, తా ణాల రామకృష్ణ, వివిధ ఆలయాల కార్యనిర్వహణాధి కారులు పాల్గొనియున్నారు.

## జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై బీసీలు కలిసికట్టుగా పోరాడాలి

- సీతయ్యపేట సమావేశంలో జిల్లా నాయకులు

**ప్రతిపాడు, జనవరి 27 (శ్రీచక్ర) :**



వైస్సార్సీపీ పాలనలో వెనుక బడిన తరగతులకు జరుగు తున్న అన్యాయం ప్రజలకు తెలియజేయా లి అనే ఉద్దేశ్యం తో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో శంఖ వరం మ ండలం సీతయ్యమ్మ పేట లో జయహో బీసీ సమావేశం నిర్వహించారు. జయహో బీసీ సమావేశంకి రాష్ట్ర తెలు గుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి యనమల కృష్ణుడు జిల్లాకు చెందిన పలు వురు బీసీ నాయకులు హాజరయ్యారు.. వేదిక పై ఉన్న నాయకులు తో కలిసి జయ హో బీసీ కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమం సత్య ప్రభ నిర్వహించారు.. అనంతరం జిల్లాకి చెందిన బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీ లకు వైస్సార్సీపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై ఆవేదన వ్యక్తం చేసారు.యనమల కృష్ణుడు మాట్లాడుతూ బీసీలపై వైస్సార్సీపీ ప్రభుత్వం ఉక్కు పాదం మోపింది అన్నారు.బీసీల హక్కులను వైస్సార్సీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది అన్నారు.బీసీ లకు అండగా ఉన్న టీడీపీకి బీసీలు ఐక్యంగా మద్దత్తు తెలపాలి అన్నారు.నియోజకవర్గ ఇంచార్జ్ సత్య ప్రభ రాజా ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ లు అంటే టీడీపీ అని, టీడీపీ అంటే బీసీ లు అని అన్నారు.బీసీ ల ఓట్ల తో అధికారం లోకి వచ్చిన వైస్సార్సీపీ వారిపైనే దాడులు చేసింది అన్నారు.బీసీ లపై కేసులు పెట్టి హింసించింది అన్నారు.బీసీలు అంతా ఐక్యంగా వైస్సార్సీపీని ఓడించాలి అని ఈ సందర్బంగా ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి. యనమల కృష్ణుడు .రాష్ట్ర పెటిక సాధికార సంఘం అధ్యక్షులు. వనపర్తి బద్రి,రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కాకినాడ రాంబాబు, కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్,జిల్లా బీసీ సెల్ సభ్యులు, కాకినాడ సిటీ నాయకులు.. ఒమ్మి బాలాజీ,జిల్లా పెటిక సాధికార సంఘం అధ్యక్షులు కోమిరిశెట్టి నరసింగరావు, కొల్లు బోయిన శ్రీనివాస్ యాదవ్,. శంఖవరం మండల పార్టీ అధ్యక్షులు .బద్ది రామారావు,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పైలా సాంబ శివరావు పిర్ల అప్పారావు,బద్ది రమణ,ఈగల దేవుడు, సర్ణం గోవిందు.. కొయ్యా రమణ, ఎంపీటీసీ శ్రీను కొయ్యా వీర సత్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శంకర మఠం రోడ్డుకు గ్రీన్ సిగ్నల్

- నేటి నుంచి రాకపోకలకు అనుమతి
- అభివృద్ధిలో భీమవరం పట్టణాన్ని మరో మెట్టు ఎక్కించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి



**భీమవరం, జనవరి 27 (శ్రీచక్ర) :**

అభివృద్ధి అంటే గ్రంధి శ్రీనివాస్, గ్రంధి శ్రీనివాస్ అంటేనే అభివృద్ధి అనే నినాదం నాడు నేడు కూడా ప్రజలు తమ నోటి వెంట పలుకుతారనేది అభివృద్ధి సాక్షిగా అక్షర సత్యం. 2004 నుండి 2009 వరకు మొదటిసారి ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన ఆనాడు భీమవరం పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరిగింది. తిరిగి 2019లో రెండోసారి ఎమ్మెల్యేగా అధికారంలోకి వచ్చిన ఆయన ఈ నాలుగున్నర ఏళ్ళ కాలంలో భీమవరం పట్టణ అభివృద్ధికి వంద కోట్లకు పైబడి నిధులను వెచ్చించారు. పట్టణాన్ని పట్టిపీడిస్తున్న అనేక దీర్ఘకాలిక సమస్యలకు మోక్షం కల్పించారు. ఇందులో భాగంగా భీమవరం పట్టణాన్ని గత నాలుగున్నర ఏళ్లుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తన అభివృద్ధి పనులలో మరో మెట్టు ఎక్కారు. పట్టణంలో దీర్ఘకాలిక సమస్యగా ఉన్న రెస్ట్ హౌస్ రోడ్ లోని శంకర మఠం రోడ్డుకు మోక్షం కల్పించారు. 88 లక్షల నిధులను మంజూరు చేయించి శంకరమఠం రోడ్డును, కల్వర్టును నిర్మించారు. ఈ రోడ్డు పనులు పూర్తి కావడంతో నేటి నుండి రాకపోకలకు అనుమతి ఇస్తూ ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శనివారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణంలో నిర్మాణంలో ఉన్న రోడ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గత నాలుగున్నర ఏళ్లుగా భీమవరం పట్టణంలో 100 కోట్ల నిధులు పైబడి వెచ్చించడం జరిగిందని, ఈ నిధులతో ప్రతి వార్డులో సీసీ రోడ్లు, సిసి డ్రైన్లు, అవసరమైన చోట కల్వర్టులను నిర్మించడం జరిగింది అన్నారు. అభివృద్ధి సంక్షేమం దిశగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, నియోజకవర్గంలో తాను అహర్నిశలు శ్రమిస్తున్నామని అన్నారు. మరిన్ని అభివృద్ధి పనులు పట్టణంలో జరుగుతున్నాయని అవి కూడా త్వరలో పూర్తవుతాయని అన్నారు. ఈ సమావేశంలో ఎంఓ త్రినాథరావు, మున్సిపల్ డి ఈ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర మహిళల షటిల్ పోటీల విజేత గూడూరు జట్టు

**గూడూరు రూరల్, జనవరి 27 (శ్రీచక్ర) :**



గూడూరులోని హెచ్ డీ ఎరీనా ఇండోర్ స్టేడియంలో శనివారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో భాగంగా నిర్వహించిన మహిళల షటిల్ పోటీలలో గూడూరు జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పోటీలలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి ఐదు జట్లు పాల్గొన్నాయి. గూడూరు జట్టు అంషద్ ఫర్వీన్, భవ్య ప్రథమ స్థానం, వాకాడు మండల జట్టు ద్వితీయ స్థానం, కోట మండల జట్టు తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి. గూడూరు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు గెలుపొందిన జట్ల క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. పీడీలు శివ కుమార్, కరీముల్లా, వెంకట్, శశికళ, ప్రసాద్ పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర పోటీలను విజయవంతం చేయాలి

● **జాయింట్ కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి**

**భీమవరం, జనవరి 27 (శ్రీచక్ర) :**

జనవరి 31 వ తేదీ నుండి జరిగే జిల్లా స్థాయి "ఆడు దాం ఆంధ్ర" పోటీలను ఇదే స్ఫూర్తితో విజయవంతం చెయ్యాలని సంబంధిత అధికారులకు జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. శనివారం జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబరు నందు జనవరి 31 వ తేదీ నుండి ఫిబ్రవరి 05 వ తేదీ వరకు జరిగే జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలపై ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, సంబంధిత అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ గ్రామ, మండల, నియోజక వర్గ స్థాయిలో జరిగిన స్ఫూర్తితో జిల్లా స్థాయిలో జరిగే ఆడుదాం ఆంధ్ర పోటీలను విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గం లో పాల్గొన్న క్రీడాకారులందరూ జిల్లా స్థాయిలో అందరూ పాల్గొనేలా చూసి, పెద్ద ఎత్తున ప్రజలు, క్రీడా అభిమానులు పాల్గొనేలా చూడాలన్నారు. నియోజకవర్గం లో జరుగుతున్న క్రీడా కార్యక్రమాలను తెలుసుకుని, అధికారులకు జిల్లా జాయింటు కలెక్టరు దిశా నిర్ధేశం చేసారు. గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వం వివిధ దశల్లో క్రీడా పోటీలను నిర్వహించుటలో అధికారులు చురుకైన పాత్ర పోషించాలన్నారు. త్రాగునీ రు, మెడికల్ క్యాంపులు, ఫస్టు ఎయిడ్ బృందాలు, తగిన న్ని క్రీడా సామాగ్రి, తదితరు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నా రు. జిల్లా ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ యన అన్నారు. క్రీడాకారులు గ్రౌండు దగ్గరలో నివాస ంగా ఉండాలని, అధికారులు అందుకు అనుగుణంగా ఏ ర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించి, వసతి, అల్పాహారం, భోజన సదుపాయం లోటు లేకుండా చూడాలన్నారు. జరుగుతున్న, జరగబోయిన క్రీడా పోటీల వివరాలు సో షల్ మీడియా, లోకల్ ఛానెల్స్, ప్రెస్ ద్వారా విస్తృత ప్రచారం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమాలు ముందుగానే అందరికీ తెలిసేలా వార్డు, గ్రామ సచివాలయంలో డిస్ప్లే చెయ్యాలన్నారు.



సంబంధిత అధికారులు క్రీడల ఏర్పాట్లపై నిమగ్నమై ప్రతి రోజు జరిగే క్రీడలు విజయవంతం చెయ్యాలని, ఏ చిన్న సమస్య వచ్చినా వెను వెంటనే జిల్లా అధికారుల కు తెలియజేసి సమస్యను పరిష్కరించుకోవాలని జిల్లా జాయింటు కలెక్ట రు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సూచించా రు. ఈ కార్యక్రమ ంలో ఆర్డీవో కె శ్రీనివాసు లు రాజు, డిఎల్డివో ఏవి అప్పా రావు, తహాశీల్దారు వై రవికుమార్, పురపాలక సంఘ కమీషనరు యం శ్యామల, యంపిడివో కె వెంకట లక్ష్మి, డియస్డివో యం రాజేష్, పిడి పిఇటి అసోసియేషన్ సెక్రటరీ యం డి కుదుష్, యస్ జియఫ్ సెక్రెటరీ పియస్ యన్ మల్లేశ్వరరావు, చీఫ్ కోచ్ డా.యం దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయండి : మెరిగ మురళీధర్



**గూడూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**

వైఎస్ఆర్సిపి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఆదివారం నాడు గూడూరు నియోజకవర్గం కోట పట్టణంలో ప్రవేశిస్తున్న సందర్భంగా గూడూరు మండలం లోని మంగళపూర్ నందు మండల నాయకుడు ఎద్దల నరేందర్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. గూడూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి మరియు ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ మాట్లాడుతూ రేపు గూడూరు నియోజకవర్గం కోట పట్టణంలో జరగబోయే సామాజిక సాధికార బస్సు యాత్రను వైఎస్ఆర్సిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లు విజయ్ కుమార్ రెడ్డి, మండల నాయకులు యద్దల నరేందర్ రెడ్డి,మోపాటి బాబు రెడ్డి,యల్లా శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ బూదురు గురవయ్య,కొండూరు సునీల్ రెడ్డి,24 సొసైటీ ఛైర్మన్ అట్లా శ్రీనివాసులురెడ్డి,రాజేశ్వర రెడ్డి మరియు వివిధ పంచాయతీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడూరు అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా సునీల్‌ను గెలిపించాలి

**గూడూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**



చెన్నూరు గ్రామంలో కోటవీది నందు పార్లమెం ట్ తెలుగు మహిళా ప్రధా న కార్యదర్శి మట్టం. శ్రావ ణి రెడ్డి ఆధ్వర్యంలో చేనేత కార్మికులతో సమావేశం జరిగిం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీ ఎన్ టీయూసి రాష్ట్ర అధ్య క్షులు గొట్టికాయల. రఘురామరాజు గ మరియు రాష్ట్ర టీ ఎన్ టీ యూ సి సభ్యులు పాల్గొని కార్మిక సమస్యలు తెలుసుకోవడం జరిగింది. మట్టం. శ్రావణి రెడ్డి మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పాశిం. సునీల్ కుమార్ ద్వారా కేవలం చెన్నూరు గ్రామానికి 1,78,00,000 రూపాయలు తీసుకుని వచ్చి ట్రైనింగ్ సెంటర్ ల ద్వారా శిక్షణ ఇప్పించడం జరిగింది. కానీ ఈ ప్రభుత్వం రాగానే ఆ శిక్షణలు ఆపివేసినారు. అదే విధంగా చేనేత పింఛను తొలిగా ఇచ్చింది తెలుగుదేశం పార్టీ,అలాగే నేతన్న నేస్తం పథకాన్ని జి ఓ ని పాస్ చేసింది చంద్రబాబు నాయుడు అని,అలాగే హెల్త్ కార్డ్ లు తెలుగుదేశం ప్రభుత్వంలో వచ్చేవి. ఇప్పుడు అవి కూడా ఆపేసిన పరిస్థితి అని,అలాగే చేనేతకు 200 యూనిట్లు వరకు కరెంట్ ఉచితంగా ఇవ్వాలని కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది. కానీ ఒక్క అవకాశం అని అందరూ మోసపోయారని వాపోయారు. మన పిల్లలు భవిష్యత్తుకు బాబు మాత్రమే గ్యారంటీ ఇవ్వగలరు అని కాబట్టి మన గూడూరు అభివృద్ధి చెందాలంటే శాసనసభ్యులు గా పాశి%శీ%. సునీల్ కుమార్ ని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి. భాస్కర్ రెడ్డి,పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు. చేంచురామయ్య,టీ ఎన్టీ యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబూరి. సిందూజ,పార్లమెంట్ అధ్యక్షులు జయరామిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పడాల. రత్నయ్య,కటీకాల. శ్రీనివాసులు, నియోజకవర్గ అధ్యక్షులు చెంగల్ రావు,నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ రహీమ్,బాలాజీ,మధిర. రాజనాల స్థానిక నాయకులు,చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబనకు మెప్మా తోడ్పాటు

● **ఆహా క్యాంటీన్‌తో ఆర్థిక వెసులుబాటు**

**గూడూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**



రాష్ట్ర ప్రభుత్వం మహిళలు పురుషులతోపాటు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు పొదుపు మహిళలకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది. ఈ తోడ్పాటు లో భాగంగా గూడూరు పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో పొదుపు మహిళా సంఘాలు తక్కువ పెట్టుబ డితో ఆహా క్యాంటీన్ ను ఏర్పాటు చేసి ఎక్కువ రాబడి పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పొదుపు మహిళలందరూ ఆర్థికంగా ఎదిగేందుకు ఎలాంటి షూరిటీ లేకుండా తక్కువ వడ్డీతో అధిక రుణాలను అందిస్తున్నారు. పొదుపు మహిళలు పొందిన రుణాలతో చిరు వ్యాపారం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు. ఈ క్రమంలో గూడూరు పట్టణంలోని 12వ సచివాలయం వద్ద అహ క్యాంటీన్ ను ఏర్పాటు చేసి రూపాయలకే పెరుగు, లెమన్ రైస్, సాంబార్ అన్నం లాంటి ఆహారాల్లో ఏదైనా ఒకటి 30రూపాయలకే వివిధ రకాల ఆహార ప్యాకెట్లను తక్కువకు అందిస్తున్నారు. ఈ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాలు అధికంగా ఉండడం వల్ల కార్యాలయాలకు గ్రామీణ ప్రాంతాల నుంచి నిత్యం నిత్యం వచ్చే ప్రజలు తక్కువకు ఆహారాన్ని అందిస్తుండడం వల్ల వ్యాపారం సమృద్ధిగా జరుగుతుంది. ఇలాంటి వ్యాపారాలు పొదుపు మహిళలు అభివృద్ధి చేసుకో వాలని మెప్మా సిబ్బంది కోరుతున్నారు.

## వికసిత్ భారత్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి

● **అర్బన్ మండల అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు**





**గూడూరు రూరల్, జనవరి 27 (శ్రీచక్ర) :**

కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు రూపొందించిన వికసిత్ భారత్ పై అవగాహన కల్పించాలని గూడూరు అర్బన్ మండల అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు పేర్కొన్నారు. శనివారం గూడూరులోని మున్సిపల్ కార్యాలయం వద్ద అధికారులతో కలిసి వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, మున్సిపల్ అధికారులు హాజరై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. పొదుపు మహిళలు కేంద్ర పథకాలను ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలన్నారు అనంతరం వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధాని మోదీ కేంద్రం అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ పథకం, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన, పీఎం కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పథకం యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్, పీఎం జన ఔషధి తదితర పథకాల పై ఆ ప్రాంత ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో బిజెపి అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి గుంజు శ్రీనివాసులు, ప్రముఖ పారిశ్రామికవేత్త చావా వాసుదేవరావు, బిజెపి నాయకులు సురేష్,గాలి ప్రకాష్ నాయుడు,, మున్సిపల్ సిబ్బంది, పొదుపు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు తనిఖీ చేసిన వ్యవసాయ సంచాలకులు సుబ్రమణ్యం

**వరదయ్యపాలెం, జనవరి 27( శ్రీ చక్ర).**

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం లోని సంతవేలూరు, సి యల్ యన్ పల్లి , కళత్తూరు గ్రామాల్లో పర్యటించి ఇ,పంట లో నమోదు చేసిన వివరాలు ను తనిఖీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు ఏ డి ఏ సుబ్రమణ్యం వ్యవసాయ అధికారిణి సుహార్ లత, విస్తరణ అధికారి ప్రవీణ్, వ్యవసాయ సహాయకులు పవన్, జ్యోతి, రెడ్డిప్రసాద్ రైతులు పాల్గొన్నారు.



## పనికి తగ్గ పారితోష్కం ఇవ్వాలి



**బాలాయపల్లి, జనవరి 27 (శ్రీచక్ర) :**

ఎం డి యు ఆపరేట ర్లకు పనికి తగ్గ పారితోష్కం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య ఎన్ యు ఆప రేటర్ల యూనియన్ బాలా యపల్లి మండల అధ్యక్షుడు బి కృష్ణయ్య ఆధ్వర్యంలో శనివారం తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగనవాడి మిడ్ డే మీల్స్ కు సంబంధించి గత ఏడాది నుంచి కమిషన్ ఇంతవరకు చెల్లించలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కేజీకి రూ 1.50 పైసలు చెల్లించకుండా సాకులు చెబుతూన్నారని తెలిపా రు. ఇక రూ 10 పైసలు చెల్లించడం దారుణమ న్నారు. ఇక డీలర్లకు అయితే రూ ఒక్క రూపాయి చెల్లిస్తున్నారని చెప్పారు. వ్యానులకు పెట్రోల్ ఖర్చులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్రబరివర్ నుంచి అంగనవాడి కేంద్రాలకు మిడ్ డే మీల్స్ కు సంబంధించి సరుకులు పంపిణీ చేయకుండా బహిష్కరిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 67 మంది ఎం డి యు ఆపరేటర్లు మృతి చెందారు. వారి కుటుంబాలు రోడ్డున పడ్డా యని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబాలకు రూ 5 లక్షలు ఎక్సిగ్రేషన్ ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాయపల్లి ఎమ్ డి యు ఆపరేటర్లు ఎన్ గంగారావు, బి గోపి, ఎం నాగరాజు, కే మహేష్,మోరవనేను భాస్కర్ నాయుడు. తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్న విద్యుత్ శాఖ అధికారి డిఈఎల్ ప్రసాద్

● **ఆయన సేవలను ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే ఆర్డీవో డీఎస్పీ**

**గూడూరు, జనవరి 27 (శ్రీచక్ర) :**

విద్యుత్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన గూడూరు వన్ టౌన్ విద్యుత్ శాఖ డి ఈ ఎల్ ప్రసాద్ శుక్రవారం గూడూరు శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాదరావు, గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ , గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి వారి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఇంకా ప్రజలకు మరెన్నో మెరుగైన విద్యుత్ సేవలు అందించాలని ఇంకా ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు.



## ఇంగిలాల వెంకటరమణయ్య అంత్యక్రియలుకు రూ.10వేలు అందజేత



**కోట, జనవరి 27 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని కొత్తపట్నం పంచాయతీ సచివాలయం నందు మరణించిన ఇంగిలాల.వెంకట రమణయ్య కుటుంబానికి అంత్యక్రియలుకు గాను మాజీ జెడ్పిటిసి ఉప్పల. ప్రసాద్ గౌడ్ చేతులుమీదగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపాలయ్య, ఉప సర్పంచ్ ఉప్పల.ప్రసాద్ గౌడ్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్ ఉన్నారు.

## మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన




- **నెల్లూరు కిమ్స్ ఆసుపత్రి నుంచి పలు ముఖ్య డాక్టర్లు రావడంతో పేషెంట్లతో కిక్కిరిసిన జనతా క్లినిక్ హాస్పటల్**

**కోట, జనవరి 27 (శ్రీచక్ర) :**

కోట పట్టణంలో ఎన్సీఆర్ నగర్ లోని జనతా క్లినిక్ నందు 27 వ తేది ఉదయం 10 గంటలు నుండి 3 గంటలు వరకు నెల్లూరు కిమ్స్ హాస్పిటల్స్ వారి సహకారం తో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.దీంతో శనివారం కోట,వాకాడు,చిట్టమూరు మండలాల్లోని ప్రజలు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.కిమ్స్ ఆస్పత్రి నుంచి వచ్చిన పలువురు ముఖ్య వైద్యులును స్థానిక జనతా క్లినిక్ డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో సిబ్బంది కలిసి పూలమాలు,శాలువాలతో సత్కరించి ఘనంగా ఆహ్వానం పలికారు.ఈ శిబిరానికి సుమారు 100 మంది పేషెంట్ లో పలు రకాల చికిత్సలు, పరీక్షలు చేసుకుని మందులను ఉచితంగా పొందడం జరిగింది.ఈ సందర్భంగా ఈ శిబిరానికి సూపర్ స్పెషలిటీ వైద్య నిపుణులు డాక్టర్ మస్తాన్ వలి,కిడ్నీ వైద్య నిపుణులు.డాక్టర్ నాగరాజా రావు,గుండె వైద్య నిపుణులు,డాక్టర్.రవికిరణ్ జనరల్ మెడిసిన్,డాక్టర్ శ్రీనివాసులు దంత వైద్యులు రావడం తెలిసి అనేకమంది జనతా క్లినిక్ ఆసుపత్రి వద్దకు వచ్చి వ్యాధులకు తగ్గ పలు పరీక్షలు చేయించుకుని ఆయా డాక్టర్లను కలవడం జరిగింది. అంతేకాకుండా షుగర్ పరీక్ష,ఈసీజీ,గుండె పరీక్షలు,ఎక్సరే,ఉచితంగా మందులు తీసుకోవడం జరిగింది.ఈ మేరకు ఈ పరిసర ప్రాంతాల్లోని ఈ చక్కటి సదుపాయాలను సద్వినియోగం చేసుకోవడంతో ఆసుపత్రికి వచ్చినవారు సంతోషం వ్యక్తం చేశారు.

## ఉల్లిపాయతో షుగర్ వ్యాధికి చెక్ పెట్టవచ్చా..

ప్రస్తుత రోజుల్లో చాలామంది డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్న విషయం మనందరికీ తెలిసిందే. ప్రతి పదిమందిలో ఐదు మంది ఈ డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్నారు.డయాబెటిస్ రావడానికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. అయితే ఈ డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు ఎటువంటి ఆహార పదార్థాలు తినాలి అన్నా కూడా సంకోచిస్తూ ఉంటారు. రక్తంలో షుగర్ పెరుగుతుందని భయపడుతూ ఉంటారు. అందుకే డయాబెటిస్ పేషెంట్లను వైద్యులు కూడా ఎక్కువగా ఆరోగ్యానికి మేలు చేసే ఆహార పదార్థాలు తీసుకోమని చెబుతూ ఉంటారు. అటువంటి వాటిలో ఉల్లిపాయ కూడా ఒకటి.మామూలుగా ఉల్లిపాయ లేనిదే చాలా రకాల వంటకాలు అసలు రెడీ కావు. ఇద్దరు ఉల్లిపాయని నేరుగా తింటే మరి కొందరు కూరల్లో తినడానికి ఇష్టపడుతూ ఉంటారు.. ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉల్లిపాయ ఒక ఔషధంగా పనిచేస్తుంది. ఉల్లిపాయ రక్తాన్ని శుద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. దీనిలో ఉండే సల్ఫర్ క్యాన్సర్ వంటి రోగాలను రాకుండా చేస్తుంది. మూత్ర సంబంధిత వ్యాధులను నియంత్రిస్తుంది. ఉల్లిపాయలోని లక్షణాలు రక్తం గడ్డకట్టకుండా నివారిస్తుంది. అలాగే దంతాల్లో ఉండే ఇన్ఫెక్షన్ నివారించడానికి ఉల్లిపాయ సహాయపడుతుంది. పచ్చి ఉల్లిపాయను తింటే నోటిలో ఉండే కీటకాలు, క్రిములు చనిపోతాయి. ఉల్లిపాయ రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. దీంతో రక్త పోటును నివారిస్తుంది. ఉల్లిపాయ ఆరోగ్యానికే కాదు అందానికి కూడా ఉపయోగపడుతుంది. అందుకే ప్రతిరోజు ఉల్లిపాయలను తినాలి. రోజు ఉల్లిపాయ తింటే రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ రోగులకు ఇచ్చే యాంటీ డయాబెటిక్ డ్రగ్ మెంట్ ఫార్మిన్ తో పాటు ఉల్లిపాయ కూడా తీసుకుంటే షుగర్ లెవెల్స్ 50 శాతం వరకు తగ్గే అవకాశం ఉంటుంది.

# ఉపాధ్యాయులు లేకుండానే గణతంత్ర వేడుకలు

**చిట్టమూరు ప్రతినిధి, జనవరి 27 (శ్రీచక్ర) :**




తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం ఆరూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో హెడ్మాస్టర్ జ్యోతి తోటి ఉపాధ్యాయులకు గణతంత్ర దినోత్సవం రోజున ఘోర అవమానానికి గురిచేసినట్టు సమాచారం. ఉపాధ్యాయల ను ఎవరిని జాతీయ జెండా ఆవిష్కరణ ప్రాంగణానికి ఆహ్వానించకుండానే జాతీయ జెండాని ఆవిష్కరణ చేయ డం ఉపాధ్యాయులందరికీ మనోభావాలు దెబ్బతిన్నట్టు వాళ్ళందరూ మానసికంగా ఒత్తిడికి గురైనట్టు ఇనికిడి గణతంత్ర దినోత్సవం రోజున పిల్లలకి ఎందరో విప్లవకారుల గురించి తెలియ చేయాల్సిన. హెడ్మాస్టర్. గణతంత్ర దినోత్సవం గురించి ఏమీ తెలియచేయకుం డానే కార్యక్రమం ముగింపు చేసింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగంలో స్వేచ్ఛ సమానత్వం సౌభ్రతతంతో మన భారతదేశ ప్రజలందరూ ఒకటిగా ఉండాలి అని రాసిన రాజ్యాంగంలో అదే రాజ్యాంగానికి వ్యతిరేకంగా విరుద్ధంగా ప్రవర్తిస్తున్న ఒక చదువుకున్న పిల్లలకు చదువు చెప్పే హెడ్మాస్టరే ఈరోజు ఒక స్వేచ్ఛ రాకుండా సమానత్వము లేకుండా ఉపాధ్యాయులను దూ రం చేసి సహజ సాంప్రదాయంగా చేయాలి కదా జెండా పండగ అని ఉద్దేశంతో మాత్రమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలుస్తుంది. ఈ యొక్క హెడ్మాస్టర్ పై మండల అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా పిల్లలు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

# ఈ క్రాప్ నమోదు చేసుకుంటేనే మరెన్నో ఉపయోగాలను పొందవచ్చు






- **జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.ప్రసాదరావు వెల్లడి**

**కోట, జనవరి 27 (శ్రీచక్ర) :**

మండలంలోని ప్రతి రైతు ఈ క్రాప్ ను నమోదు చేసుకుంటే ప్రభుత్వం నుండి మరెన్నో ఉపయోగాలను పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. ప్రసాదరావు అన్నారు.ఈ సందర్భంగా శనివారం కోట మండలం లోని నెల్లూరు పల్లి కొత్తపాలెం గ్రామంలోని సచివాలయ కేంద్రాలను పరిశీలించి రబీ సీజన్ ఈ క్రాప్ ఏ విధంగా జరుగుతుందో పరిశీలించారు.అనంతరం కొక్కుపాడు, వెంకన్నపాలెం, రైతు భరోసా కేంద్రాల ద్వారా జరిగిన వరిపంట ఈ క్రాప్‌లో నమోదు అయిన రైతుల వివరాలను స్వయంగా వారి పొలాలకు వెళ్లి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా రైతులతో జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు కూడా వారు ఈ రబీ సీజన్లో సాగు చేసిన ప్రతి పంట వివరాలను తప్పనిసరిగా స్థానిక రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈ క్రాప్ లో నమోదు చేసుకోవాలని తెలియజేశారు.దీనివలన రైతులకు ధాన్యము కొనుగోలు రైతుల ధాన్యము అమ్ముకొనవచ్చు ను.అదే విధంగా డాక్టర్ వైయస్సార్ ఉచిత పంటల బీమా పథకం వర్తిస్తుందని,డాక్టర్ వైయస్సార్ సున్నా వడ్డీ పథకం,ఇన్పుట్ సబ్సిడీ పథకాలు ఈ క్రాప్ లో నమోదు చేసుకున్న రైతులకు వర్తిస్తుందని తెలిపారు.ఈ క్రాఫ్ట్ పట్టాదారు రైతులే కాకుండా, కౌలు రైతులు కూడా చేసుకునే అవకాశం ఉందన్నారు.అదేవిధంగా రైతులకు రైతు భరోసా కేంద్రాల్లో నుండి ఎరువులు,పురుగు మందులు పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కోట మండల వ్యవసాయ అధికారి వి.నిరంజన్ కుమార్,గ్రామ వ్యవసాయ అధికారులు, రైతులు ఉన్నారు.

## మద్యం సేవించిన తర్వాత మూత్రం అతిగా వస్తోందా..?



మద్యపానం ఆరోగ్యానికి హానికరం అని ఎంత చెప్పినా కూడా మందు బాబులు తాగడం అస్సలు మానుకోరు. అయితే మామూలుగా మద్యం సేవించిన తర్వాత మూత్ర విసర్జన చేయడం అన్నది కామన్. కానీ అతిగా మూత్ర విసర్జన చేస్తే మాత్రం అది భయపడాల్సిన విషయమే అంటున్నారు వైద్యులు. మద్యం అనేది యూరిన్ ప్రవాహాన్ని పెంచుతుంది. దాని కారణంగా మూత్రం మళ్ళీ మళ్ళీ పోయడం లాంటి ఫీలింగ్స్ కలుగుతూ ఉంటుంది. అలా ఎందుకు జరుగుతుంది? మద్యం సేవించిన తర్వాత అధిక మూత్రం పోస్తే ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఆల్కహాల్ సేవించడం వల్ల వల్ల శరీరంలో ఎక్కువ మొత్తంలో మూత్ర ప్రవాహం పెరుగుతుంది.అయితే మద్యం తీసుకున్నప్పుడల్లా యూరిన్ విపరీతంగా వెళ్లడం పదేపదే వాష్ రూమ్ కి పరిగెత్తడం లాంటివి జరిగితే అందుకు గల కారణం కిడ్నీలు మన బాడీలో నీటి పరిమాణాన్ని నియంత్రిస్తాయి. బ్లడ్ లో ఉండే ప్లాస్మా ఓస్మాలాటిన్ ని పర్యవేక్షించడం వలన కిడ్నీలు దీన్ని చేస్తూ ఉంటాయి. ఓస్మోలాటిన్ అనే ఇటువంటిది బ్లడ్ లో కణాలు ధ్రువాల నిష్పత్తిని సూచిస్తుంది. మీ బ్లడ్ లో కణాల కంటే అధిక నీరు ఉంటే మీ కిడ్నీలు అధికంగా యూరిన్ రిలీజ్ చేయడానికి శరీరానికి సిగ్నల్ ఇస్తాయి. అదే టైంలో మీ బ్లడ్ లో ద్రవంకన్నా అతిక కణాలు ఉన్నప్పుడు మీ కిడ్నీలు నీటిని కలిగి ఉంటాయి. మీరు యూరిన్ విసర్జన చేయవలసి అవసరం ఉండదు. మద్యం ఒక ద్రవం కాబట్టి మీ కిడ్నీలు దానిని తీసుకున్నప్పుడు అధిక యూరిన్ ని రిలీజ్ చేయమని శరీరానికి సిగ్నల్స్ ఇస్తూ ఉంటాయి. మద్యం వలన యూరిన్ ఎక్కువగా ఏర్పడుతుంది. ఇంకొక కారణం ఏమిటి అంటే మద్యం యూరిన్ అంటే దాన్ని తీసుకోవడం ద్వారా యూరిన్ మళ్లీమళ్లీ వచ్చిన ఫీలింగ్ ఉంటుంది. మందు తాగే ముందు హైడ్రేషన్ లేని వ్యక్తులు హైడ్రేట్ అయిన వారి కన్నా తక్కువ డ్యూటెరైట్ ప్రభావాలను కలిగి ఉంటారు.కాబట్టి ప్రతి వ్యక్తి శరీరానికి మద్యం భిన్నంగా స్పందిస్తుంది. చాలామంది ఆల్కహాల్ తీసుకున్న తర్వాత అధిక యూరిన్ సమస్యను తో ఇబ్బంది పడుతూ ఉండాల్సివస్తుంది. కొందరికైతే ఎటువంటి ప్రభావం ఉండదు.

## భోజనం తర్వాత తమలపాకుల్ని తీసుకుంటున్నారా?

తమలపాకుల వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. వీటిని ఆధ్యాత్మికంగానే కాకుండా ఆరోగ్యపరంగా కూడా ఉపయోగిస్తూ ఉంటారు.భోజనం చేసిన తర్వాత కీల్లీగా కూడా తమలపాకుని ఇస్తూ ఉంటారు. అలాగే దీనివలన ఆరోగ్య ప్రయోజనాలు కూడా చాలా ఉన్నాయి. సహజంగా చాలామంది తమలపాకుని భోజనం చేసిన తర్వాత తింటూ ఉంటారు. అయితే ఇది మంచి అలవాటు కూడా. అలాగే భారతీయ మతపరమైన సాంప్రదాయాలలో తమలపాకుని కి ఎంతో ప్రాధాన్యత కూడా ఉంది. అదేవిధంగా దీనివలన ఆరోగ్య ప్రయోజనాలు కూడా చాలా ఉన్నాయి. ఈ ఆకులో దయామిన్, నియాసిన్, రైబోలావిన్, కెరోటిన్, విటమిన్ సి లాంటి విటమిన్లతో పాటు కాల్షియం లాంటి గుణాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తమలపాకులు సుగంధ పినోలిక్ సమ్మేళనాలు ఉండడం మూలంగా కాటేకోల మైన్ ల రిలీజ్ ను ప్రేరేపిస్తుంది. ఇది మానసిక ఒత్తిడిని మెరుగుపరచడంలో చాలా బాగా ఉపయోగపడుతుంది. కావున తమలపాకును తినడం అనేది డిప్రెషన్ నుంచి బయటపడడానికి సులువైన దారి అని చెప్పవచ్చు. తమలపాకు ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్, ఇది ఆక్సీకరణ డిప్రెషన్ ని ఎదుర్కోవడంలో ఉపయోగపడుతుంది. అదేవిధంగా బ్లడ్ లో గ్లూకోజ్ ను కంట్రోల్లో ఉంచడం వలన మంటను కూడా తగ్గిస్తుంది. తమలపాకులు పాలి పెనాల్స్ అధికంగా ఉంటాయి. కావున మంచి క్రిమినాశక గుణాలు కలిగి ఉన్నాయి. ప్రధానంగా చావి కోల్ జెర్మ్స్ శరీరానికి ఎంతో మేలుని కలగజేస్తాయి. తమలపాకులు బ్లడ్ లో షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని పలు అధ్యయనంలో తేలింది. కావున టైప్ టు షుగర్ వ్యాధి వస్తువులకు కూడా దీనిని తినవచ్చు. అదేవిధంగా ఊపిరితిత్తులు చాతి ఆస్తమాతో ఇబ్బంది పడే వారికి ఇది దివ్య ఔషధంగా పనిచేస్తుంది. అలాగే ఈ తమలపాకులపై ఆవాల నూనె అప్లై చేసి వేడి చేసి చాతిపై పెట్టినట్లయితే గుండె నొప్పి ఇబ్బంది నుండి రక్షిస్తుంది. తమలపాకుల్ని తినడం వలన మలబద్ధక సమస్యలు కూడా తగ్గిపోతాయి అదేవిధంగా జీర్ణక్రియను కూడా మెరుగు పరుస్తాయి. ఇంకా రక్త ప్రసరణ కూడా సవ్యంగా జరిగేలా చేస్తాయి. ఈ ఆకులలో యాంటీ ఆక్సిడెంట్లకు పవర్ హౌస్ లాంటిది. ఇది శరీరంలోని ఫ్రీ రాడికల్స్ బయటికి పంపించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అదేవిధంగా శరీరంలో సహజ పీహెచ్ స్థాయిలను పునరుద్ధిస్తాయి. అలాగే ఉదర సంబంధిత ఇబ్బందులు కూడా తగ్గిపోతాయి..శరీర ఉష్ణోగ్రతను పెంచడానికి అలాగే జీర్ణ క్రియ పెంపొందించడానికి, ప్రేగులలో కడుపులో పీహెచ్ లెవెల్స్ ను క్రమబద్ధీకరిస్తాయి.



# సిఎం రేవంత్‌లో దగ్గుబాటి సోదరుల భేటీ


తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దగ్గుబాటి సోదరులు సురేష్ బాబు, వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఉదయం రేవంత్ రెడ్డి ఇంటికి చేరుకున్న వెంకటేష్, సురేష్ బాబులు రేవంత్‌కు పుష్పగుచ్చం ఇచ్చి తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాసేపు ముచ్చటించారు. కాగా ప్రస్తుతం ఇందుకు ఫొటోలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

-----------------------------------------------------------------------



# ఫిబ్రవరి1 నుంచి విశ్వంభర షూటింగ్

మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తరువాత చిత్ర పరిశ్రమ అంతా చిరంజీవిని అభినందన వెల్లువలతో ముంచెత్తారు. చిరంజీవి ఈ అవార్డుకు అన్ని విధాలా అర్హుడు అని కొనియాడారు. ఇదిలా ఉండగా చిరంజీవి తన తదుపరి సినిమా 'విశ్వంభర' ఒక ఫాంటసీ నేపథ్యంలో చేస్తున్న సంగతి తెలిసిందే. దీనికి మల్లిడి వశిష్ట దర్శకుడు, ఈ సినిమా షూటింగ్ కూడా ఎప్పుడో మొదలైంది. ఈ సినిమాకి ముందుగానే చాలా ప్రీ ప్రొడక్షన్ పనులు జరిగాయి. ఎందుకంటే ఈ సినిమాకి కంప్యూటర్ గ్రాఫిక్స్ చాలా అవసరం అవుతాయి. కొన్ని రోజుల క్రితం ఈ సినిమా రివీల్ చేస్తూ టీజర్ ఒకటి విడుదల చేశారు, అది వైరల్ అయింది కూడా. అయితే ఇప్పుడు చిరంజీవి షూటింగ్ ఎప్పుడు మొదలు పెడుతున్నారు అనే విషయం మీద ఒక అప్డేట్ వచ్చింది. ఫిబ్రవరి 1 నుండి చిరంజీవి ఈ సినిమా షూటింగ్ మొదలెడుతున్నట్టుగా తెలిసింది. నిన్న చిరంజీవిని అభినందించడానికి వచ్చిన వాళ్ళతో పిచ్చా పాటీ మాట్లాడుతూ తాను ఫిబ్రవరి 1 నుండి 'విశ్వంభర' సినిమా షూటింగ్ లో పాల్గొంటున్నట్టుగా చెప్పారు. సుమారు రెండు వారాలు ఈ సినిమా షూటింగ్ లో చిరంజీవి పాల్గొంటారని తెలిసింది. ఆ తరువాత చిరంజీవి ఒక చిన్న బ్రేక్ తీసుకోవడానికి అమెరికా పయనం అవుతున్నట్టుగా కూడా తెలిసింది. తరువాత మళ్ళీ ఈ సినిమా షూటింగ్ లో నిరవధికంగా పాల్గొంటారని తెలుస్తోంది. ఈ సినిమా యూవీ క్రియేషన్స్ నిర్మిస్తుండగా, ఎంఎం కీరవాణి సంగీతాన్ని సమకూరుస్తున్నారు.




# గజిబిజి గందరగోళంగా కెప్టెన్ మిల్లర్

తమిళ సినిమా 'కెప్టెన్ మిల్లర్' అదే పేరుతో తెలుగులోకి డబ్బింగ్ చేసి విడుదల చేశారు. ధనుష్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమా తమిళంలో సంక్రాంతికి అంటే జనవరి 12న విడుదల చేశారు. అక్కడ ఈ సినిమాకి మిశ్రమ స్పందన వచ్చింది. ఇది ఒక పీరియడ్ డ్రామా, బ్రిటిష్ వారు భారతదేశాన్ని పాలిస్తున్న రోజులనాటి కథ. ఈ సినిమాలో కన్నడ నటుడు శివరాజ్ కుమార్, తెలుగు నటుడు సందీప్ కిషన్ ప్రత్యేక పాత్రల్లో కనపడతారు. ఈ సినిమాకి కథతో పాటు దర్శకత్వం కూడా అరుణ్ మతీశ్వరన్ చేశారు. ధనుష్ కెరీర్ లో ఈ సినిమా బ్జడెట్ ఎక్కువ పెట్టిన తీసినది. ఈ కథ బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశాన్ని పాలిస్తున్న రోజుల్లో, సంస్థానాలు, రాచరికాలు కూడా వున్న ప్రదేశంలో, సుమారు 1930లో జరిగే కథ. అగ్నీశ్వర (ధనుష్) ఒక గ్రామంలో తన తల్లితో ఉంటూ ఉంటాడు, కానీ అతనికి, అతని సహచరులకు ఆ గ్రామంలో కుల వివక్ష కారణంగా గుడిలోకి అడుగుపెట్టనీయరు. కనీసం గౌరవం సంపాదించాలంటే సైన్యంలో చేరితే వస్తుంది అని బ్రిటిష్ సైన్యంలో చేరతాడు. బ్రిటిష్ ప్రభుత్వం అందరికీ పేర్లు మారుస్తూ ఉంటుంది, ఇతనికి మిల్లర్ అని కొత్త పేరు ఇస్తారు. బ్రిటిష్ సైన్యంలో ఉంటూ ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న భారతీయుల్ని చంపుతాడు మిల్లర్, అలా కొంతమందిని చంపాక కోపం వచ్చి తన పై వున్న బ్రిటిష్ అధికారిని చంపేస్తాడు. బ్రిటిష్ ప్రభుత్వం మిల్లర్ ని పట్టుకోబోతే తోటి సైనికుడు రఫీక్ (సందీప్ కిషన్) సాయంతో తప్పించుకుంటాడు. అక్కడి నుంచి అగ్నీశ్వర అలియాస్ మిల్లర్ దొంగగా మారతాడు. ఒకసారి అగ్నీశ్వరని సిపాయిల బారి నుంచి ఆ ఊరి మహారాజు కుటుంబానికి చెందిన అమ్మాయి భానుమతి (ప్రియాంక అరుల్ మోహన్) రక్షిస్తుంది. దొంగగా మారిన మిల్లర్ కి ఊరి గుడిలోని విగ్రహాన్ని దొంగిలించి తెమ్మని చెపుతారు, అతను సరే అంటాడు. ఇంతకూ మిల్లర్ దొంగతనం చేసిన ఆ విగ్రహం ఎవరిది? దానికి ఆ ఊరుకి సంబంధం ఏంటి? శివన్న (శివరాజ్ కుమార్) ఎవరు, అతని పాత్ర ఏంటి? శివన్నకి, మిల్లర్ కి ఎటువంటి సంబంధం వుంది, ఇవన్నీ సినిమా కథగా మలిచారు.

కుల వ్యవస్థ, పోరాటాలు సినిమా ప్రారంభం అవటం బాగానే వుంది, కానీ ఆ తరువాతే గాడి తప్పుతుంది. ఫ్లాష్ బ్యాక్ లోకి కథ రావటం, మళ్ళీ ముందుకి వెనక్కి ఇలా ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా పూర్తిగా యాక్షన్ నేపథ్యంలో సాగే సినిమాగా మలిచాడు దర్శకుడు. ఒక దశలో అయితే సినిమా ఎప్పుడు అయిపోతుందా అని ప్రేక్షకుడు అనుకునేట్టు చేసాడు దర్శకుడు. కథ నేపథ్యం ఎప్పుడో 1930 సంవత్సరం కాలం నాటిది కానీ గ్రామంలో మగ్గుతున్న ప్రజలకి ఆధునిక ఆయుధాలు రావటం, అవి ప్రయోగించే విధానం తెలియటం ఆ పోరాట సన్నివేశాలు కథ ఎక్కడ నుంచే ఇంకో దగ్గరికి వెళ్లి అసలు ఏమి జరుగుతోందో కూడా అర్థం కాదు. దర్శకుడు దృష్టి పెట్టి ఉంటే ఈ సినిమా మరింత మంచిగా సాగేది. చివరగా, 'కెప్టెన్ మిల్లర్' సినిమా ఒక మంచి కథతో ప్రారంభం అవుతుంది, బ్రిటిష్ ప్రభుత్వ అండతో అక్కడ వున్న రాచరిక కుటుంబాలు ఒక కులం వారిని ఎలా అణగదొక్కుతున్నారు, ఇంకో పక్క బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకత ఈ నేపథ్యంలో ఉండాల్సిన కథ ఎక్కడికో వెళ్ళిపోయి ప్రేక్షకుడికి నిరాశ పరిచింది.

# సూర్యతో విడాకులు అంతా తూచ్

- పిల్లల చదువు కోసమే ముంబైకి వచ్చా
- పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టిన నటి జ్యోతిక



కోలీవుడ్ స్టార్ జంట సూర్య, జ్యోతికలు విడాకులు తీసుకోనున్నట్లు గత కొన్నాళ్లుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా జ్యోతిక కుటుంబానికి దూరంగా ఉంటూ ముంబైలో ఉంటున్నారు. కుటుంబంలో గొడవలు ఉన్నా పిల్లల చదువుల కోసమే ముంబైకి షిఫ్ట్ అయినట్లు జ్యోతిక క్లారిటీ ఇచ్చారు. అయితే వీరిమధ్య గొడవలు తారాస్థాయికి చేరుకున్నాయని సూర్య, జ్యోతికలు విడాకులు తీసుకుంటున్నారని వార్తలు ఒక్కదాని వెంట మరొకటి వస్తూనే ఉన్నాయి. కుటుంబ కలహాలతోనే వీరు ముంబైలో ఉంటున్నారన్న వార్తలు మాత్రం హల్చల్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఈ వార్తలపై జ్యోతిక మొదటిసారిగా స్పందించారు. నాకు సూర్యకు మధ్య ఎలాంటి గొడవులు లేవు. పిల్లల చదువుతో పాటు తను బాలీవుడ్ సినిమాలకు కమిట్ అవ్వడం.. నా తల్లిదండ్రుల ఆరోగ్యం బాగొలేకపోవడం వంటి కారణాలతో తాను ముంబైకు షిఫ్ట్ అయినట్లు చెప్పుకొచ్చారు జ్యోతిక. సూర్య చాలా మంచి వ్యక్తి అని.. మా ఇద్దరికీ విడాకులు తీసుకునే ఆలోచన లేదని చెప్పింది. పిల్లల చదువులు పూర్తవ్వగానే తాము చెన్నై తిరిగి వస్తామని జ్యోతిక వెల్లడించింది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**